

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

సోమవారం 02-02-2026 పేజీలు : 22


# క్యాన్సర్ కట్టడికి పకడ్బందీ ప్రణాళిక

■ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే బాధితుల గుర్తింపు ■ ఆసుపత్రుల్లో చికిత్స మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు ■ క్యాన్సర్ కారణంగా తల్లి, సోదరిని కోల్పోయ్యానని ఆవేదన ■ విశాఖలో జరిగిన వాక్ థాన్' లో శ్రీ సత్యకుమార్ యాదవ్ భావోద్వేగ ప్రసంగం




2వ పేజీలో

# స్థిరత్వంతో కూడిన
## భవిష్యత్తుకు దారి ఈ బడ్జెట్

● చిన్న పరిశ్రమలకు ఊతం ● మూలధన వ్యయం, ఆర్థిక ● క్రమశిక్షణ మౌలిక సదుపాయాలపై భారీ పెట్టుబడి ● తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక అంశాలు

(వార్త 2వ పేజీలో )



డాక్టర్ రాధా రాఘవ రామ పాత్రుని

# అనకాపల్లిలో
## 'బ్లాక్' మార్కెట్

➤ ఎంఆర్పీకు మించి అమ్మకాలు.
➤ చీకటి గదుల్లో కోట్ల రూపాయల సరుకు నిల్వలు ➤ కోట్లు కొల్లగొడుతున్నా పట్టదా?
➤ కస్టమ్స్ అధికారులూ స్పందించరూ....?

4 లో



# మాఘ పౌర్ణమి మహావైభవం



● తీరంలో భక్తుల మహాసందడి ● సముద్రతీరమంతా ఆధ్యాత్మిక శోభ... ● పుణ్యస్నానాలతో పండుగ వాతావరణం ● తెల్లవారుజామున నుంచే బీచ్‌కు పోటెత్తిన భక్తులు ● సముద్ర పుణ్యస్నానాలతో మాఘ పౌర్ణమి శుభఫలాలు ● పసుపు-కుంకుమతో తీరంలో ప్రత్యేక పూజలు ● ఆర్కే బీచ్‌లో ఆధ్యాత్మిక-పండుగ వాతావరణం

3వ పేజీలో





## బడ్జెట్‌తో రియల్ ఎస్టేట్ రంగానికి
# బలమైన ఊతం

● అందుబాటు గృహాలు, మౌలిక వసతులు, టియర్ నగరాల అభివృద్ధిపై దృష్టి పెట్టిన కేంద్ర నిర్ణయాలకు క్రెడాయి విశాఖపట్నం స్వాగతం



2వ పేజీలో

## అరకులోయ అభివృద్ధికి
# ప్రభుత్వం పెద్దపీట!



● మంత్రి గుమ్మడి సంధ్యారాణి 3 లో

## కేంద్ర ఆర్థిక మంత్రి
# నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు

➤ వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్: విశాఖ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026 బడ్జెట్ గణనీయ మైన దోహదం అందించిందని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ శ్రీ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు.



(తరువాయి 3వ పేజీలో)

# స్థిరత్వంతో కూడిన భవిష్యత్తుకు దారి

**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనిశ్చితులతో కుదేలవుతున్న సమయంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2026--27 దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరమైన, భవిష్యత్ దృష్టితో కూడిన దారిని చూపుతుందని గీతం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధా రాఘవ రామ పాత్రుని అన్నారు ఈ రోజు పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-2027 బడ్జెట్ పై ఆమె స్పందిస్తూ తాత్కాలిక ఆకర్షణల కంటే దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి సారించిన ఈ బడ్జెట్, సంస్కరణలు-స్థిరత్వం మధ్య సమతుల్యతను సాధించే ప్రయత్నంగా కనిపిస్తుంది ఆమె అన్నారు. ఈ బడ్జెట్ ప్రధానంగా మూడు లక్ష్యాలను ముందుంచుకుంది సుస్థిర ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, మానవ వనరుల అభివృద్ధి, దేశవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధిని సాధించడం. ఈ లక్ష్యాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, ఉపాధి, పర్యావరణం, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు ప్రకటించారు.

### మూలధన వ్యయం, ఆర్థిక క్రమశిక్షణ

బడ్జెట్ 2026-27లో ప్రభుత్వం రూ 12.2 లక్షల కోట్ల ప్రజా మూలధన వ్యయాన్ని ప్రకటించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల. రహదారులు, రైల్వేలు, పోర్టులు, పట్టణ మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో ఈ పెట్టుబడులు ఉపాధి కల్పనకు, పరిశ్రమల ఉత్పాదకత పెరుగుదలకు దోహదపడతాయి. వినియోగం ఆధారిత వృద్ధి కంటే పెట్టుబడి ఆధారిత వృద్ధికి ఈ కేటాయింపు స్పష్టమైన సంకేతంగా భావించవచ్చు. అదే సమయంలో, ఆర్థిక క్రమశిక్షణను కూడా ప్రభుత్వం విస్మరించలేదు. ఆర్థిక లోటును జీడీపీలో 4.2 శాతం వద్ద నియంత్రించాలనే లక్ష్యాన్ని బడ్జెట్ పునరుద్ఘాటించింది. క్రమంగా లోటును తగ్గిస్తూ అభివృద్ధి ఖర్చులను కొనసాగించాలనే ఈ దృక్పథం, దేశీయ-విదేశీ పెట్టుబడిదారులకు విధాన స్థిరత్వంపై నమ్మకం కలిగిస్తుంది.

### చిన్న పరిశ్రమలకు ఊతం

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. వాటి ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రూ 10,000 కోట్ల ఏం ఎస్ ఏం ఈ గ్రోత్ ఫండ్‌ను ప్రకటించింది. దీనితో పాటు స్వయం నిర్భర్ భారత్ ఫండ్‌కు రూ 4 వేల కోట్ల అదనపు కేటాయింపు చేయడం ద్వారా చిన్న పరిశ్రమలకు రుణాలతో పాటు ఈక్విటీ పెట్టుబడులకు అవకాశం కల్పించింది. మహిళా వ్యాపారుల ప్రోత్సహణ కోసం ఎస్ ఎచ్ ఈ మార్ట్స్ వంటి కమ్యూనిటీ ఆధారిత మార్కెట్ వేదికలను ప్రవేశపెట్టడం కూడా గణనీయమైన నిర్ణయం.

### మౌలిక సదుపాయాలపై భారీ పెట్టుబడి

రూ 12.2 లక్షల కోట్ల ప్రజా మూలధన వ్యయం ద్వారా రహదారులు, రైల్వేలు, పోర్టులు, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. ఏడు హైస్పీడ్ రైలు మార్గాలు, 20 కొత్త జాతీయ జలమార్గాల ప్రతిపాదనలు దేశంలోని ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయి.

### పర్యావరణం,కార్బన్ నియంత్రణ

వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేందుకు, కార్బన్ క్యాప్చర్ అండ్ స్టోరేజ్ టెక్నాలజీల కోసం రాబోయే ఐదేళ్లలో రూ 20 వేల కోట్ల పెట్టుబడి ప్రకటించడం కీలక నిర్ణయం. ఇది పరిశ్రామిక వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణను సాధించే దిశగా తీసుకున్న ముందడుగు.

### యువతకు అవకాశాలు - ఆరెంజ్ ఎకానమీ

సృజనాత్మక రంగాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ఆరెంజ్ ఎకానమీపై బడ్జెట్ ప్రత్యేక దృష్టి పెట్టింది. 15,000 పాఠశాలలు, 500 కళాశాలల్లో అవీజీసీ ల్యాబ్స్ ఏర్పాటు ద్వారా యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్ రంగాల్లో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయి.

### ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం

ఆరోగ్య రంగంలో సంప్రదాయ వైద్యానికి ప్రాధాన్యత పెరిగింది. మూడు కొత్త ఆల్ ఇండియా ఆయుర్వేద సంస్థలు, ఐదు ప్రాంతీయ ఆయుష్ హబ్‌ల ఏర్పాటు ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు దోహదపడతాయి. అలాగే ఉత్తర భారతంలోఎన్ ఐ ఏం ఎచ్ ఏ

ఎన్ ఎస్ - 2 ఏర్పాటు, లక్షలాది కేర్‌గివర్ల శిక్షణ ద్వారా మానసిక ఆరోగ్యంపై ప్రభుత్వ దృష్టి స్పష్టంగా కనిపిస్తుంది.

### పర్యాటకం, రైతు ఆదాయాలు

పర్యాటకాన్ని ఉపాధి కల్పనకు ప్రధాన రంగంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 15 చారిత్రక ప్రదేశాల అభివృద్ధి, 10,000 టూరిస్ట్ గైడ్‌ల శిక్షణ చేపట్టారు. వ్యవసాయ రంగంలో అధిక విలువ కలిగిన పంటలపై దృష్టి పెట్టడం ద్వారా రైతుల ఆదాయాలను పెంచే ప్రయత్నం చేశారు.

### తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక అంశాలు

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పట్ల ప్రత్యేక దృష్టితో కేంద్రం “డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్లు” వంటి పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్టులు ప్రకటించి, స్థానిక ఆర్థిక వ్యూహాల్లో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రోత్సహించింది. ఇది దుర్లభ ఖనిజాల గనులు, ప్రాసెసింగ్, తయారీ అవకాశాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే తెలంగాణకు స్పష్టమైన ప్రత్యేక కేంద్ర నిధుల కేటాయింపులు బడ్జెట్‌లో తెలియజేయబడలేదు. ముగింపు మొత్తంగా యూనియన్ బడ్జెట్ 2026--27 ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్ వృద్ధి మధ్య సమతుల్యతను సాధించే ప్రయత్నంగా కనిపిస్తుంది. దీర్ఘకాలిక అభివృద్ధికి పునాది వేసే ఈ బడ్జెట్, అమలు దశలో కూడా అదే స్థాయిలో కొనసాగితే దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన దిశానిర్దేశం చేయగలదని ఆమె తెలిపారు.

# క్యాన్సర్ కట్టడికి పకడ్బందీ ప్రణాళిక

**విశాఖపట్నం, 01 ఫిబ్రవరి, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ కారణంగా తల్లి, సోదరిని కోల్పోయ్యా. క్యాన్సర్ ప్రభావం నన్ను తీవ్రంగా కలచివేస్తోంది. ఈ పరిస్థితుల్లో నేను మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే తొలి సంతకాన్ని క్యాన్సర్ స్క్రీనింగ్ ఫైలుపై పెట్టాను. క్యాన్సర్ కేసులు తగ్గించేందుకు, నాణ్యత కలిగిన వైద్యాన్ని అందుబాటులోనికి తెచ్చేందుకు, ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలను శాఖాపరంగా తీసుకుంటున్నట్లు” రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. విశాఖలో ఆదివారం ఉదయం బీచ్ ఒడ్డున మహాత్మాగాంధీ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగిన ‘వాక్ థాన్’ అవగాహన కార్యక్రమంలో మంత్రి శ్రీ సత్యకుమార్ పాల్గొని భావోద్వేగంతో పలు సందర్భాల్లో మాట్లాడారు తొలిదశలోనే గుర్తిస్తే క్యాన్సర్ బారి నుంచి బయటపడవచ్చునని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రంలో ఎన్సీడీ-04 (నాన్-కమ్యూనికబుల్ డీసిజ్) కింద రాష్ట్ర వ్యాప్తంగా ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ లక్షణాలతో ఉన్న వారిని ఉచిత పరీక్షల ద్వారా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### పరీక్షలు చేయించుకోవడంలో సంకోచం వద్దు!

రాష్ట్రంలో క్యాన్సర్ కేసుల పెరుగుదల జాతీయ సగటు కేసుల నమోదుతో పోల్చితే ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు 2020 నాటికి 25,487 కేసులు ఉండగా 2025 నాటికి 35,546కు కేసులు (39.5%) పెరిగాయన్నారు.జాతీయ స్థాయిలో 12.8% మాత్రమే కేసులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 18% మంది ప్రతి ఏటా క్యాన్సర్ కారణంగా మరణిస్తున్నారన్నారు. ఈ జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉందన్నారు. ఈ కేసులను తగ్గించేందుకు ఓరల్, బ్రెస్టు, సర్వైకల్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలను మొదలు పెట్టామన్నారు ఇప్పటివరకు ఓరల్ టెస్టును 1,39,07,523 మందికి ఉచితంగా చేయగా అవసరమని గుర్తించిన 3,41,179 మందికి దశల వారీగా పరీక్షలు జరుపుతుండగా ఇప్పటివరకు 98 కేసులు నిర్ధారణ అయినట్లు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చెప్పారు. బ్రెస్ట్ పరీక్షను 73,78,836 మంది మహిళలకు చేయగా తదుపరి పరీక్షలు అవసరమని గుర్తించిన 1,65,022 మందికి మళ్ళీ పరీక్షలు చేస్తుండగా ఇప్పటివరకు 104 కేసులు బయటపడ్డాయన్నారు. ఇదేవిధంగా సర్వైకల్ పరీక్షలను 73,78,836 మంది మహిళలకు చేయగా మళ్లీ 2,25,049 మందికి పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించినట్లు తెలిపారు. వీరిలో ఇప్పటివరకు 58 కేసులు బయటపడ్డాయని మంత్రి శ్రీ సత్యకుమార్ వివరించారు కేసులు గుర్తించడం ద్వారా సదరు బాధితుల కుటుంబాలు జాగ్రత్త పడటమే కాకుండా త్వరగా చికిత్స పొంది. క్యాన్సర్ బారి నుంచి బయటపడేందుకు అవకాశం ఉందని తెలిపారు.

### 18వేల మందికి శిక్షణ

ఎన్సీడీ-3.0 ద్వారా చేసిన పరీక్షలు, ఫలితాలు సంతృప్తికరంగా లేనందున 40 ద్వారా మళ్లీ ప్రజలకు పరీక్షలు చేస్తున్నామని వెల్లడించారు. ఇళ్లకు వచ్చే సిబ్బందికి సహకరించి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. సంకోచించకుండా పరీక్షలు చేయించుకోవాలని, ఏమరుపాటుగా ఉండొద్దని, ఆందోళన చెందనక్కర్లేదని పేర్కొన్నారు. తగిన జాగ్రత్తలు పాటిస్తే క్యాన్సర్ కేసులు పెరగకుండా చూడొచ్చునని తెలిపారు క్యాన్సర్ స్టేజి 3, 4 దశల్లోనికి వస్తే చికిత్స సంక్లిష్టమవుతుందని చెప్పారు. పరీక్షల నిర్వహణ కోసం హోమిబాబా క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో 18వేల వైద్య సిబ్బంది, 550 మంది వైద్య నిపుణులకు ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించామని తెలిపారు.

### నోరి దత్తాత్రేయుడు సూచనల మేరకు..!

ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు, ప్రభుత్వ సలహాదారు నోరి దత్తాత్రేయుడు సూచనల మేరకు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా చికిత్స పొందిన బాధితుల వివరాల ఆధారంగా సదరు జిల్లాల్లో ముందస్తు చర్యలు తీసుకోవడం, వైద్య సేవలు మరింత చేరువ చేయడం, వైద్యులను నియమించడం, ఆసుపత్రులను అన్ని రకాలుగా సన్నద్ధం చేసేందుకు చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకంగా కార్యాచరణ సిద్ధం చేయడానికి అవకాశం వచ్చిందన్నారు.

### పేదలకు క్యాన్సర్ చికిత్స చేరువ చేసేందుకు అన్నిరకాల చర్యలు!

ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద క్యాన్సర్ బాధితులకు ప్రభుత్వం అందించిన ఉచిత చికిత్స వ్యయం ఏడాదికి రూ.600 కోట్లకు చేరుకుంటుందన్నారు. 17 టీచింగ్ ఆసుపత్రుల్లో ప్రివెంటువ్ ఆంకాలజీ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అలాగే.. డే-కేర్ కిమోథెరపీ సెంటర్లను సెకండరీ ఆసుపత్రుల్లోనూ పెంచుతున్నామని చెప్పారు. దీనివల్ల బాధితులు వైద్యుల సూచనల మేరకు కిమోథెరపీ చేయించుకోవడంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయన్నారు. గుంటూరు జీజీహెచ్ లో లెవల్-1 క్యాన్సర్ కేర్ సెంటర్ అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కర్నూలు జీజీహెచ్లో రూ. 120 కోట్లతో రాష్ట్ర స్థాయి క్యాన్సర్ సెంటర్, కడపలోని క్యాన్సం సెంటర??వరా కూడా రోగులకు సాంత్వన చేకూర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ వివరించారు విశాఖ కేజీహెచ్లోని క్యాన్సర్ సెంటరులో పేట్ స్కాన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నారని, తప్పకుండా పరిశీలిస్తానని మంత్రి శ్రీ సత్యకుమార్ హామీ ఇచ్చారు. గుడ్ మార్నింగ్ వైజాగ్-గుడ్ బై క్యాన్సర్ అవగాహన (వాక్ థాన్) కార్యక్రమానికి హాజరైన వేలాది మందిచే మంత్రి శ్రీ సత్యకుమార్ “గుడ్ మార్నింగ్ వైజాగ్-గుడ్ బై క్యాన్సర్’ అని నినాదాలు చేయించారు

# బడ్జెట్‌తో రియల్ ఎస్టేట్ రంగానికి బలమైన ఊతం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026--27 కేంద్ర బడ్జెట్‌పై క్రెడాయి విశాఖపట్నం సానుకూలంగా స్పందించింది. బడ్జెట్‌లోని ప్రతిపాదనలు రియల్ ఎస్టేట్, మౌలిక వసతుల రంగాలకు బలాన్నిస్తాయని సంస్థ పేర్కొంది. అందుబాటు గృహ నిర్మాణం, మౌలిక వసతుల ఆధారిత అభివృద్ధి, టియర్--1, టియర్--2 నగరాల విస్తరణపై ప్రభుత్వం చూపుతున్న దృష్టి విధాన స్థిరత్వానికి సంకేతమని వెల్లడించింది. సంస్కరణలు, వృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలు రియల్ ఎస్టేట్ రంగంలో నమ్మకాన్ని పెంచుతున్నాయని క్రెడాయి విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఇ అశోక్ కుమార్ తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రిస్క్ గ్యారంటీ ఫండ్ ప్రతిపాదన ప్రాజెక్టుల ఫైనాన్సింగ్‌కు కీలకమని పేర్కొన్నారు. నిర్మాణ దశల్లో ఉన్న ప్రమాదాలను తగ్గించే విధంగా రుణదాతలకు ప్రజా క్రెడిట్ గ్యారంటీలు అందించడం వల్ల రుణాలపై విశ్వాసం పెరిగి, గృహ మరియు మౌలిక వసతుల రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులు పెరిగే అవకాశముందని వివరించారు. మూలధనానికి మెరుగైన ప్రాదాన్యత, రుణాల సాఫీ ప్రవాహం పెద్ద ప్రాజెక్టుల ఆలస్యాన్ని తగ్గించగలవని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వ్యయంపైనే ఆధారపడకుండా ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించే దిశగా విధానాలు ఉండటం గమనార్హమని తెలిపారు. కేంద్ర పబ్లిక్ సెక్టార్ సంస్థల వద్ద ఉన్న రియల్ ఎస్టేట్ ఆస్తుల మోనిటైజేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వడాన్ని కూడా స్వాగతించారు. వినియోగంలో లేని ప్రజా ఆస్తుల విలువను వెలికితీస్తే కొత్త పెట్టుబడులకు మూలధనం లభించి, భూమి మరియు నిర్మిత మౌలిక వసతుల వినియోగం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధిలో టియర్--1, టియర్--2 నగరాలపై దృష్టి పెట్టడం సమయోచితమని అభిప్రాయపడ్డారు. పట్టణీకరణ మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు. మొత్తంగా బడ్జెట్ నిర్ణయాలు డెవలపర్లు, రుణదాతలు, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచేవిగా ఉన్నాయని క్రెడాయ్ విశాఖ వెల్లడించింది. ప్రతిపాదనల సమర్థ అమలు జరిగితే గృహ నిర్మాణం, మౌలిక వసతుల విస్తరణ, ఆస్తుల మోనిటైజేషన్ రంగాల్లో మరింత వేగం సాధ్యమవుతుందని స్పష్టం చేసింది.

# మాఘ పౌర్ణమి మహావైభవం

- తీరంలో భక్తుల మహాసందడి • సముద్రతీరమంతా ఆధ్యాత్మిక శోభ... • పుణ్యస్నానాలతో పండుగ వాతావరణం
- తెల్లవారుజామున నుంచే బీచ్‌కు పోటెత్తిన భక్తులు • సముద్ర పుణ్యస్నానాలతో మాఘ పౌర్ణమి శుభఫలాలు
- పసుపు-కుంకుమతో తీరంలో ప్రత్యేక పూజలు • ఆర్కే బీచ్‌లో ఆధ్యాత్మిక-పండుగ వాతావరణం





**విశాఖపట్నం, 01 ఫిబ్రవరి, మేజర్‌న్యూస్:** మాఘ పౌర్ణమి పర్వదినం సందర్భంగా విశాఖ తీరంలో భక్తులతో జనసంద్రమైంది. తెల్లవారుజామున నుంచే నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు సముద్రతీరానికి తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. పవిత్ర మాఘ మాసంలో పౌర్ణమి రోజున సముద్రస్నానం చేయడం మహా పుణ్యఫలదాయకమనే విశ్వాసంతో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సముద్ర అలల మధ్య పుణ్యస్నానాలు చేసిన భక్తులు తీరంలో పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా వచ్చిన వారు దీపాలు వెలిగించి, తమ కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. చిన్నారులు, యువకులు, వృద్ధులు అన్న తేడా లేకుండా అందరూ భక్తిశ్రద్ధలతో పుణ్యకార్యాల్లో పాల్గొనడం తీరప్రాంతాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపింది. ఉదయం నుంచే ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో భారీ రద్దీ నెలకొంది. భక్తుల రాకతో తీరప్రాంతమంతా కిటకిటలాడగా, సముద్రతీరంలో ప్రతిచోట మంత్రోచ్చా రణలు, భజనలతో పండుగ వాతావరణం కనిపించింది. భక్తుల సందడి కారణంగా ఆర్కే బీచ్ ప్రాంతం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సందడిగా మారింది. మాఘ పౌర్ణమి వేళ భక్తులు ప్రదర్శించిన భక్తిశ్రద్ధ నగరవాసులను ఆకట్టుకుంది. ప్రకృతి సౌందర్యానికి ఆధ్యాత్మికత తోడవడంతో ఆర్కే బీచ్ ఈ రోజున ప్రత్యేక శోభను సంతరించుకుంది. పవిత్ర మాఘ పౌర్ణమి పర్వదినం విశాఖ తీరాన్ని భక్తి, విశ్వాసాలతో నింపింది.

### హిందువులు సంప్రదాయం గా మాఘ పౌర్ణమి..

మాఘ మాసంలో వచ్చే పౌర్ణమి రోజును మాఘ పౌర్ణమిగా పిలుస్తారు. హిందూ సంప్రదాయంలో ఇది అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావిస్తారు. ఈ రోజున సముద్రాలు, నదులు, సరస్సుల్లో పుణ్యస్నానం చేస్తే పాపాలు నశించి పుణ్యఫలాలు లభిస్తాయన్న విశ్వాసం ఉంది. మాఘ పౌర్ణమి రోజున చేసిన స్నానం వెయ్యి యజ్ఞాలు చేసిన ఫలంతో సమానమని పురాణాలు పేర్కొంటాయి. భక్తులు పసుపు, కుంకుమతో పూజలు నిర్వహించి, దీపదానం, అన్నదానాలు చేసి కుటుంబ శ్రేయస్సు, ఆరోగ్యం కోరుకుంటారు. మాఘ పౌర్ణమి శుద్ధి, శాంతి, ఆధ్యాత్మిక ఉద్ధరణకు ప్రతీకగా భావిస్తారు.

# అరకులోయ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట!

**అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అంద చందాల అరకులోయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసినట్టు రాష్ట్ర స్త్రీ,శిశు ,గిరిజన సంక్షేమశాఖ మంత్రి,అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ గుమ్మడి.సంధ్యారాణి తెలిపారు.పర్యాటక రంగ విస్తరణతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అరకు చలి ఉత్సవాల ముగింపులో భాగంగా మంత్రి అరకు ఫైనరీను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి గుమ్మడి.సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార,వ్యవహారాలు,ఈ ప్రాంతంలో ప్రకృతి ప్రసాదించిన అందమైన దృశ్యాలను ప్రపంచవ్యాప్తం చేసేందుకుగాను అరకులోయ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న చొంపి గ్రామంలో 200 ఎకరాల్లో 'అరకు ఆర్ట్ విలేజ్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు,ప్రముఖ ఆర్కిటెక్ట్‌ల సలహాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టును ఈ ఏడాది ఆగస్టు 9వ తేదీన 'ప్రపంచ ఆదివాసి దినోత్సవం' సందర్భంగా ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని ఆమె వెల్లడించారు.ఈ ఆర్ట్ విలేజ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులు,కళాకారులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్రలోని ఏడు ఏజెన్సీ నియోజకవర్గాల్లో ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించి డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 500 కోట్ల రూపాయలతో గ్రామాలకు రోడ్ల అనుసంధాన కార్యక్రమం చేపడుతున్నామని,ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. అరకు కాఫీకి సాటిగా స్థానిక చిరుధాన్యాలతో తయారు చేసిన 'అరకు కౌన్' (అరకు తాలి)లను పర్యాటకులకు పరిచయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆమె చెప్పారు.పర్యాటక రంగం ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యారవాన్ టూరిజం,హోమ్ స్టే టూరిజం,అడ్వెంచర్ పార్కులు రిసార్టులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ వరుసగా నాలుగు రోజుల పాటు జరిగిన అరకు చలి ఉత్సవాలు అత్యంత విజయవంతం అయ్యాయన్నారు.ఎనిమిది రాష్ట్రాల గిరిజన కళాకారుల ప్రదర్శనలు,అరకు కార్నివాల్, మ్యూజికల్ నైట్స్,హెలీ టూరిజం, గాలికొండ ట్రెక్కింగ్ తదితర వంటి కార్యక్రమాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయని ఆయన తెలిపారు.విలేకరుల సమావేశంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ,అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా 20 నగరాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.5,000 కోట్లు కేటాయించగా, ఆ జాబితాలో విశాఖపట్నం ఒకటిగా నిలవడం విశేషమని పేర్కొన్నారు. ఇది విశాఖ భవిష్యత్ అభివృద్ధికి కీలక మైలురాయిగా మారుతుందన్నారు. కోస్టల్ కారిడార్ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించడం వల్ల విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతం ఆర్థికంగా మరింత బలపడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి చేయనున్న ఐదు ఎకనామిక్ జోన్లలో విశాఖ ఎకనామిక్ జోన్ ఉండటం విశాఖ వాసుల అదృష్టమని అన్నారు. డేటా సెంటర్లకు 2047 వరకు టాక్స్ హాలిడే ఇవ్వడం వల్ల విశాఖకు మరిన్ని డేటా సెంటర్లు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. రాబోయే ఫిబ్రవరిలో మరిన్ని డేటా సెంటర్లకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. నారా లోకేష్ గారి నాయకత్వంలో విశాఖ ఐటీ హబ్‌గా రూపాంతరం చెందుతూ, అనేక కంపెనీలు ఇక్కడికి తరలివచ్చే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. దీని ద్వారా భారీగా ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. డేటా సెంటర్ల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వి.ఎం.ఆర్.డి.ఏ పరిధిలో రాంబిల్లి -- భోగాపురం సెమీ రింగ్ రోడ్ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఏరోస్పేస్ రంగానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం వల్ల భోగాపురం ఎయిర్‌పోర్ట్ వేగంగా అభివృద్ధి చెందుతుందని, ఎయిర్‌పోర్ట్ చుట్టూ వివిధ ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పడతాయని తెలిపారు. విశాఖ నగరంలో రూ.175 కోట్ల వ్యయంతో 15 ప్రధాన రోడ్ల అభివృద్ధి చేపడుతున్నట్లు వెల్లడించారు. అరకు కాఫీ, శ్రీకాకుళం జీడిపప్పు వంటి ఉత్తరాంధ్ర ప్రత్యేక ఉత్పత్తుల ఎగుమతులకు కేంద్ర బడ్జెట్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇంతటి అభివృద్ధికి బాటలు వేసిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి విశాఖ, ఉత్తరాంధ్ర ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన వాకథాన్

– జెండా ఊపి ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**ఆరిలోవ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా కాన్సర్ పైన అవగాహన వాకథాన్ ఆదివారం ఉదయం 6 గంటలకు బీచ్ రోడ్డులోని కాళీమాత గుడి నుంచి వై. ఎమ్. సి ఏ వరకు "యునైటెడ్ బై యునిక్" అనే అంశంతో శ్రేయ క్యాన్సర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఈ వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఆయనతోపాటు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాన్సర్ ను ముందస్తుగా గుర్తించ గలిగితే దానిని జయించవచ్చును అన్నారు.వివిధ ఆరోగ్య సంరక్షణ సంస్థలు, వైద్య కళాశాలలు, సంఘాలు కలిసి సుమారు ఐదు వేల మందికి పైగా వ్యక్తుల ఈ వాకథాన్ తో విజయవంతంగా ముగిసింది. ఈ వాకథాన్ విజయవంతం కావటానికి తమ వంతు మద్దతు అందించిన అందరికి మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. మురళీ కృష్ణ వూన్నా ధన్యవాదాలు తెలియజేశారు.

# యువకుడి అదృశ్యశీ పై తల్లి ఫిర్యాదు



**ఆనందపురం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ చీమల మెట్ట మీద పాలెం యువకుడు కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్లోతల్లి బోడ సింగ్ వెంకటలక్ష్మి ఫిర్యాదు చేశారు ఈమెకు ఇద్దరు పిల్లలు అందులో పెద్దవాడు వినయ్ 20 సంవత్సరాలు కొమ్మాది లో గల ప్రైవేట్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు జనవరి 29 తేదీ ఉదయం 10 గంటలకు అన్నవరం గుడికి వెళ్తానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో అదే విషయం వారి కుటుంబ సభ్యులు బంధువులను స్నేహితులను అడగ ఆచూకీ దొరకలేదు. ఆచూకీ దొరకకపోవడంతో తల్లి బోర్డ్ సింగ్ వెంకటలక్ష్మి ఆనందపురం పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేయగా ఈ కేసును నమోదు చేసి ఆనందపురం సి ఐ సిహెచ్ వాసు నాయుడు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు..

# వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ పునర్వినియోగంపై అవగాహన శిబిరం



**ఆనందపురం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** ఆనందపురం మండలంలో శొంఠ్యాం పంచాయతీలో గల విశ్వనాథ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆదివారం ముచ్చెర్ల గ్రామంలో పొడి మరియు తడి వ్యర్థాలను పారవేయడం పద్ధతులను ప్రోత్సహించారు. స్వచ్ఛంద సేవకులు ప్రమాదకరమైన, బయోడిగ్రేడబుల్ మరియు వ్యర్థాల రీసైక్లింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా పర్యావరణ పాదముద్రను తగ్గించడానికి ఫైవ్ ఆర్ సూత్రాన్ని తిరస్కరించడం, తగ్గించడం, పునర్వినియోగం, పునర్వినియోగం మరియు రీసైక్లింగ్ ప్రోత్సహించారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా దీనిని నిర్వహించారు. గ్రామం పరిసరాలను ఎన్ఎస్ఎస్ గ్రూప్ శుభ్రం చేసి.అనంతరం కలరా, మలేరియా, డెంగ్యూ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి దూరంగా ఉండటానికి వ్యర్థాల నిర్వహణ పొడి మరియు తడి చెత్త గురించి గ్రామస్తులకు వివరించారు అవగాహనను కల్పించడం ద్వారా పరిశుభ్రతను కాపాడుకోవడం గురించి ప్రజలకు వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామిని పి.దుర్గ ఈ కార్యక్రమాలకు సారథ్యం వహించారు.




## పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**– స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి  కొండంత అండగా నిలుస్తుందని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. ఆదివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ. 11 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న బాధితులకు ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈరోజు పంపిణీ చేసిన 10 చెక్కులలో నర్సీపట్నం టౌన్‌కు చెందిన వారు ముగ్గురు, నర్సీపట్నం రూరల్ నుంచి ఒకరు, మాకవరపాలెం నుంచి ఇద్దరు, గొలుగొండ మండలం నుంచి ఒకరు మరియు నాతవరం మండలానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు ఉన్నారని వివరించారు.  ఇప్పటివరకు నర్సీపట్నం నియోజకవర్గంలో మొత్తం 147 మంది బాధితులకు రూ. 1 కోటి 38 లక్షల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించినట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు, నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ  ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లను తొలగించడం అన్యాయం

**: సిపిఎం**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలో ఇరువాడ జంక్షన్లో పేదల ఇల్లు, దుకాణాలను దౌర్జన్యంగా పడగొట్టడాన్ని సిపిఎం అచ్యుతాపురం పురం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈరోజు పేదల తొలగించిన ఇళ్లను, బాదితులను కలిసి పరామర్శించడం జరిగింది. గత 30 ఏళ్లుగా పేదలు రోడ్డు పక్కన ఇల్లు కట్టుకుని జీవనం సాగిస్తున్నారు అద్దాంతరంగా ఇళ్ళను పడగొట్టడంతో పేదలు రోడ్డున పడ్డారు వీరికి ప్రభుత్వం ఆదుకొని నివాసం కల్పించాలని సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము , మండల కమిటీ సభ్యుడు కే సోమనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు కొల్లి పార్వతి, మడతూరు రాము, బాడిద బోయిన ఎల్లయ్య, ఎస్ కనకరాజు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో బ్లాక్ మార్కెట్



⇨ ఎంఆర్పీకు మించి అమ్మకాలు ⇨ చీకటి గదుల్లో కోట్ల రూపాయల సరుకు నిల్వలు ⇨ కోట్లు కొల్లగొడుతున్నా పట్టదా ⇨ కస్టమ్స్ అధికారులూ స్పందించరూ..?

**అనకాపల్లి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఇంట్లో దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు. అనే సామెత గుర్తుచేస్తున్నారు అనకాపల్లి టోబాకో హోల్ సేల్ వ్యాపారస్థులు. సంవత్సరమంతా ఎంఆర్పీపై కమిషన్ చొప్పున టొబాకో సరఫరా చేస్తూ ఆర్థిక సంవత్సరం ముగింపు సాకుతో కోట్ల రూపాయల సరుకును బ్లాక్ చేసి ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు అమ్ముతూ వ్యసనపరుల జేబులు గుల్ల చేస్తున్నారు. వాస్తవంగా ఏడాది మొత్తంగా ఒకేలా టొబాకో కంపెనీల నుంచి ఫ్రాంచైజీలకు సదరు సరుకులు సరఫరా అవుతుంది. కాని వ్యాపారస్థులు తమ జేబులు నింపుకోనేందుకు కనీవిని ఎరుగని కొంగొత్త దారులు వెతుకుతూనే ఉంటారు. అలాంటిదారే ప్రస్తుతం మార్కెట్లో టొబాకో బ్లాక్ మార్కెట్. గోడౌన్లలో కోట్ల రూపాయల సరుకు ఉన్నా సరఫరా లేదంటూ, సంవత్సరం ఆఖరువు అంటూ విపరీతమైన రేట్లు పెట్టి లైన్ మెన్లకు సరుకు సరఫరా చేయకుండా మార్కెట్ టైట్ చేస్తున్నారు. సాధారణంగా రూ.180 ఎంఆర్పీ ఉన్న కింగ్స్ సిగరెట్ బాక్స్ కమిషన్ పై రూ.165 కి లైన్ మెన్లకు ఇవ్వగా వాళ్ళు రిటైలర్ లకు రూ.170 లకు బాక్స్ చొప్పున ఇస్తుంటారు. బాక్స్ సిగరెట్లు అమ్మకాల ద్వారా రిటైలర్కు మిగిలేది ఆ పది రూపాయిలే. ప్రస్తుతం అదే కింగ్ బాక్స్ బ్లాక్ మార్కెట్ నెపంతో రూ.180 ఎంఆర్పీ రేటుకు లైన్ మెన్లకు ఇవ్వగా రూ190 రూపాయలకు రిటైలర్ లకు ఇవ్వడం వలన రూ.200 లకు అమ్మకాలు చేసుకోని అదే పది రూపాయిల లాభం రిటైలర్లు పొందుతున్నారు. మరి ఎవరు లాభాల పడుతున్నారు అని అనుకుంటున్నారా?  ఇంకేవరు ఐటీసీ ఫ్రాంచైజీ తీసుకున్న వారు అలానే బయట మార్కెట్ల నుంచి హోల్ సేల్ గా అడ్డుతోవలో సరుకులు తెచ్చి రిటైలర్లకు అమ్ముకున్నవారు కూడా. అన్ని ప్రముఖ టొబాకో కంపెనీలన్నీ వినియోగదారులపై కక్ష కట్టాయా అనేట్టు అనకాపల్లి మార్కెట్టులో అధిక ధరలతో సిగరెట్, బీడీ వ్యాపారస్తులు బ్లాక్ వ్యాపారం బహిరంగంగా చేస్తున్నారు. నేటికి నెల రోజులు నుంచి బ్లాక్ మార్కెట్ కొనసాగుతున్నా సదరు గోడౌన్లపై కస్టమ్స్ దాడులు జరగకపోవడం విడ్డూరంగా ఉంది. మార్చి నెలాఖరు వరకు ఈ బ్లాక్ మార్కెట్ కొనసాగుతుందని అధికారులు స్పందించి హోల్ సేల్ వ్యాపారస్థుల గోడౌన్లలోని బ్లాక్ చేసిన నిల్వలపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ఉంది

**– రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్  ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 జాతీయ బడ్జెట్‌ను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా. సి.ఎం రమేష్ హర్షాతిరేకంగా అభినందించారు.ఈ బడ్జెట్‌లో రైతులు,మహిళలు,యువత, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వృద్ధిని కొనసాగించేలా తీసుకున్న నిర్ణయాలు ప్రశంసనీయమని అన్నారు.వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్  రికార్డు సృష్టించడం దేశ నారీశక్తికి గర్వకారణమని అన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. హైస్పీడ్ రైల్వే కారిడార్లతో రాష్ట్రానికి మెరుగైన అనుసంధానం, అరకు మరియు పులికాట్ సరస్సుల పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక నిధులు, అరుదైన భూ ఖనిజాల ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి అవకాశం కల్పించడం వల్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.పట్టణాభివృద్ధి, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా నిధులు కేటాయించడం, మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తాయని అన్నారు.మొత్తంగా దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుతూ, అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకున్న ఈ బడ్జెట్‌ను “సూపర్ బడ్జెట్”గా అభివర్ణిస్తూ కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలుసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంతో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు(మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# సూర్య విజయనగరం

## రథ సేవలో వీర బొబ్బిలి మాజీ సైనికులు

### – రథ నిర్మాణానికి మాజీ సైనికుల విరాళం



**బొబ్బిలి, ఫిబ్రవరి 01: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలోని ప్రసిద్ధ చెందిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో రథోత్సవాల నిర్వహణకు సంబంధించి చేపట్టిన రథ నిర్మాణ కార్యక్రమం భక్తుల సహకారంతో శ్రద్ధాభక్తులతో కొనసాగుతోంది. రథ నిర్మాణానికి భక్తుల నుంచి వస్తున్న విరాళాలు స్వామి సేవకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. ఈ క్రమంలో వీర బొబ్బిలి మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రథ నిర్మాణానికి రూ.71,516 నగదు విరాళాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ఆర్.వి. ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన)కు అందజేశారు. ఈ విరాళాన్ని సంఘ గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు, అధ్యక్షులు బోమ్మినేని తిరుపతి రావు, సహా సంఘ సభ్యులు సమక్షంలో బొబ్బిలి కోటాలో ఎమ్మెల్యేకు ఆదివారం అందజేశారు. ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపు మేరకు శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి వారి రథ తయారీ కార్యక్రమానికి ఈ విరాళాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ, దేశభక్తిని చాటడమే కాకుండా దైవభక్తి కలిగిన మాజీ సైనికుల సేవా భావం అభినందనీయమని పేర్కొంటూ, సంఘ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భక్తుల సమిష్టి సహకారంతో రథ నిర్మాణం కొన సాగడం ఆనందకరమని, ఈ సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు. భక్తి భావంతో అందించిన ఈ విరాళం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడనుందని పేర్కొన్నారు.

## నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజలకు మేలు

### - జనసేన నేత గురాన అయ్యలు



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల సంక్షేమానికి, వికసిత్ భారత్ విజన్‌కు బలమైన మొదటి అడుగు అని జనసేన నేత గురాన అయ్యలు ప్రశంసించారు. ఏపీకి సముచిత స్థానం కల్పించిన ఈ బడ్జెట్ మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అయ్యలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.3,300 కోట్లు కేటాయించడం హర్షణీయమని, రాష్ట్రంలోని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి మరింత ఊతమిచ్చేలా ఉందని చెప్పారు. ఎంఎస్‌ఎంఈలను బలోపేతం చేస్తూ, మహిళలు–రైతులు–యువత సాధికారతను పెంచేలా రూపొందించారని, 2047 నాటి వికసిత భారత ఆర్థిక వ్యవస్థకు ఇది బ్లూ ప్రింట్‌లా ఉందని అన్నారు. పర్యాటకం, హాస్పిటాలిటీకి ప్రాధాన్యత ఇచ్చి, రాష్ట్రంలో టూరిజం పెరగడానికి దోహదపడుతుందని తెలిపారు. కొబ్బరి, జీడి, కోకో, చందనం వంటి పంటలకు ప్రోత్సాహం, డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపులు పెట్టడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు సృష్టించబడతాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## కూటమి నేతలారా..! ఈ విషయం మీకు తెలుసా?

# ‘ష్’... వారిద్దరూ ఒక్కటయ్యారు..!!




**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 1: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థలో ఓ కీలక అధికారి, మరో సీనియర్ కార్పొరేటర్ ఒక్కటై చాలా పనులు చకచకా చక్కబెడుతున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గత కమిషనర్ పల్లి నల్లనయ్య బదిలీ అయిన తర్వాత పెండింగ్ లో ఉన్న అన్ని అంశాలకు సంబంధించిన ఫైళ్లను క్లియర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో నాలుగైదు రోజుల్లో కొత్త కమిషనర్ రావడంతో పాటు మరో 40 రోజుల్లో పదవీకాలం గడువు పూర్తవుతున్న నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయాలంటూ ఆ సీనియర్ కార్పొరేటర్ మందీమార్బలంతో రెగ్యులర్ గా నగర పాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ కీలక అధికారి ఛాంబర్ లో తిష్ట వేసి డైరెక్షన్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి నేతలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వైపు కన్నెత్తి చూడకపోవడం, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు కూడా కార్యాలయాన్ని సందర్శించకపోవడం వైసీపీ నేతలకు కలిసి వచ్చింది. కార్యాలయంలో ఏం జరుగుతుందో ఆరా తీయకపోవడంతో ఆ కార్పొరేటర్ హవా కొనసాగుతోంది. ఈ కార్పొరేటర్ వ్యావహారికశైలిపై ఇప్పటికే వైసీపీలో కీలకనేత, మాజీమంత్రి రెండు మూడు సార్లు సీరియస్ అయినట్లు తెలిసింది.

**సీసీలు నామమాత్రం.. :**

నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇద్దరు సీసీలు ఉన్నారు. ఏ సెక్షన్ నుంచి ఏ ఫైల్ వచ్చినా పరిశీలించడం సీసీ ల విధి నిర్వహణలో ఒక భాగం. అయితేవారు పరిశీలించకుండానే, వారికి తెలియకుండానే ఫైళ్లన్నీ చకాచకా కదులుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఏ ఫైల్ వచ్చినా.. సీసీలు క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారికి నివేదించేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేనట్లు తెలుస్తోంది.

**మెప్మా అధికారిపై సీరియస్ :**

నాలుగు రోజుల క్రితం మాందీమార్బలంతో నగర పాలక సంస్థ కార్యాలయానికి వెళ్లిన ఆ కార్పొరేటర్, మెప్మా అధికారిపై సీరియస్ అయినట్లు తెలిసింది. ఎస్ఎల్ఎఫ్ రుణాలకు సంబంధించి తమకెందుకు సమాచారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

# రహదారి సమస్యను పరిష్కరించాలి

### రైల్వే డిఆర్ఎమ్‌కు వినతి పత్రం ఇచ్చిన సాయి నగర్ కాలనీ వాసులు



**కొత్తవలస, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** కొత్తవలస మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల వార్డు నెంబర్ ఐదు సాయి నగర్ కాలనీ రైల్వే కాలనీకు ఆనుకొని ఉన్నందున దశాబ్దాలుగా రైల్వే స్థలం గుండా రాకపోకలు సాగిస్తున్నారు ఈ కాలనీవాసులకు మరో ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడం రైల్వే కాలనీ రాకపోకలు సాగిస్తున్నారు కానీ శనివారం అకస్మాత్తుగా రైల్వే అధికారులు రహదారిని మూసి వేసేందుకు ప్రయత్నించడంతో కాలనీవాసులు మాకు ప్రత్యామ్నాయ మార్గం లేదని రహదారిని మూసి వేయొద్దని అభ్యర్థించడంతో పై అధికారుల ఆదేశాల ప్రకారంగా మేము పనులు చేస్తున్నామని చెప్పడంతో ఆదివారం ఉదయం కొత్తవలస పర్యటనకు వచ్చిన డిఆర్ఎంకు సాయి నగర్ కాలనీ వాసులు పిడబ్ల్యూఐ కార్యాలయంలో కలిసి రహదారి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు ఇదే సమస్యపై 2017లో అప్పటి విశాఖ పార్లమెంట్ ఎంపీ కంభంపాటి హరిబాబు శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి రైల్వే అధికారులతో చర్చించి రహదారి సమస్య లేకుండా అప్పుడు పరిష్కరించిన మళ్లీ రైల్వే అధికారులు ఇప్పుడు తోవల మోసివేస్తామనడంతో సాయి నగర్ రహదారి సమస్య లేకుండా చూడాలని రైల్వే అధికారులకు వినతి పత్రం ఇచ్చారు.



## కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**పూసపాటి రేగ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవాలయంలో వేంచేసి ఉన్న కాళికాదేవి ఆలయంలో భాగ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలను ఆదివారం నిర్వహించారు. మాఘ పౌర్ణమి తో పాటు ఆదివారం కూడా కలిసి రావడంతో అభిషేకాలను చేయించుకునేందుకు భక్తులు ఆలయానికి వేకువజాము నుంచే క్యూ కట్టారు. ఆలయ అర్చకులు కాళికాదేవి అమ్మవారికి వివిధ వర్ణాలతో కూడిన జలాభిషేకాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలతో పాటు కూడిన లలితా సహస్రనామాలు, దేవి ఖడ్గాన్ని నిర్వహించారు. అనంతరం లోక శాంతిని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక హోమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను కూడా అందించారు.

# ఆరిలోవలో పేదలకు దుప్పట్ల పంపిణీ

**- ముఖ్యఅతిథిగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**




**ఆరిలోవ, జనవరి 1, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 11వ వార్డు పరిధిలో గల ఆరిలోవ డ్రైవర్స్ కాలనీ లో ఉన్న షాదీ ఖానా లో ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే పలు సేవాకార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పేదలకు ఉచితంగా దుపట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి విచ్చేసి దుప్పట్లను పంపిణి చేశారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కాలిషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల ట్వైకాండో ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. చిన్నతనం నుండే ఆత్మరక్షణ విద్యను అభ్యసిస్తున్న బాలికలను సీపీ అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయ మన్నారు. ఈ తరహా సేవలు మరింతమందిని ప్రేరేపించి సేవకు లుగా మారుస్తాయన్నారు. భవిష్యత్‌లో అసోసియేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా విద్యార్థులకు ఉన్నతమైన విద్యావకాశాలు అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో విశిష్ట అతిధులు హాజీ అబ్బాస్ హుస్సేన్, అహ్మద్, హాజీ హబీబ్, యాసిన్ బాబా, మహ్మద్ అబ్దుల్ సహా అసోసియేషన్ సభ్యులు, కమల్ భాషా, అక్బర్ ఆలీ, షేక్ జానీ, సర్దార్, షేక్ బాబ్జి, మహ్మద్ షఫీ, 11వ వార్డు టిడిపి అధ్యక్షులు ముగడ రాజారావు, టిడిపి నాయకులు క్యాటరింగ్ కాకి గంగరాజు, ముది అప్పారావు, కొల్లి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం బంగారు భవిష్యత్ కోసం ఈ బడ్జెట్

**● 2026 బడ్జెట్ బేస్ గా ఉంది**

**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కేంద్ర బడ్జెట్ నిర్మలా సీతారామన్ 2026 - 27 ఆదివారం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టడం ఇది తొమ్మిదో సారి, ఆర్థిక మంత్రి తొమ్మిదవ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత వహించారని ఆంధ్ర విశ్వావిద్యాలయం విశ్రాంత ఆర్థిక ఆచార్యుడు డాక్టర్ కొండపల్లి పరమేశ్వరరావు అన్నారు . ఈ బడ్జెట్ దేశ బంగారు భవిష్యత్ కోసం వికసిత్ భారత్ లక్ష్యంగా రూపొందించారు. దేశం త్వరితంగా అభివృద్ధి సాదించేందుకు ఈ బడ్జెట్ ఉంది. మౌళిక సదుపాయాలు కల్పనకు రూ 12.2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించి హైస్పీడ్ రైలు, కారిడార్ల ఏర్పాటు చేయడం



అభినందనీయం.. సరుకురవాణా మార్గాలు, నూతనంగా జలమార్గాలు జాతీయ జల రవాణాను ఐదేళ్లలో 20 జల మార్గాలను నిర్మించడం, మౌళిక సదుపాయాలు రిస్క్ గ్యారంటీపండ్ ను కూడా ఏర్పాటు చేయడం దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరపరచడం, మౌళిక వసతులు ద్వారా యువతకు ఉపాది కలిగించేదిగా ఉంది మెరుగైన జీవనానికి ఎంత గానో తోడ్పడుతుంది ఆయన అభిప్రాయ పడ్డారు.

# కొత్తవలస మరియు శృంగవరపు కోట రైల్వే స్టేషన్లు మరియు సెక్షన్‌ను ఆకస్మికంగా తనిఖీ

**● వాల్తేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్, లలిత్ బోహ్రా**

**విశాఖ సిటీ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** వాల్తేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్, లలిత్ బోహ్రా, కొత్తవలస శృంగవరపు కోట రైల్వే స్టేషన్లు మరియు సెక్షన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పనులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరియు ప్రయాణీకుల సౌకర్యాలతో సహా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించడానికి ఈ తనిఖీ జరిగింది. డి ఆర్ ఏం తో సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సమన్వయం) ఏ. కె. మోహరన, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సౌత్) బి. సాయిరాజ్, వివిధ విభాగాల అధికారులు ఉన్నారు. కొత్తవలసలోని తనిఖీ సమయంలో, లలిత్ బోహ్రా రైల్వే కాలనీని పరిశీలించారు, అక్కడ కాలనీ నివాసుల వినోదం కోసం కాలనీ పార్క్ ప్రాంతంలో కొత్తగా అభివృద్ధి చేసిన షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించారు. కాలనీ నివాసితులతో మాట్లాడి వారి సమస్యలు అవసరాలను తెలుసుకున్నారు. కాలనీని మెరుగ్గా నిర్వహించినందుకు నివాసితులు ఇంజనీరింగ్ బృందాన్ని అభినందించారు. డి ఆర్ ఏం కొత్తవలస రైల్వే స్టేషన్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం మహిళా ఉద్యోగుల కోసం కొత్తగా నిర్మించిన రెస్ట్ రూమ్‌ను ప్రారంభించారు. మహిళా సిబ్బందితో మాట్లాడి వారి పని వాతావరణం అవసరాల గురించి అడిగారు. మహిళా ఉద్యోగులు రెస్ట్ రూమ్ సౌకర్యం కల్పించినందుకు తమ సంతోషాన్ని ఎంప్లాయిస్ సంతృప్తిని వ్యక్తం చేశారు. డి ఆర్ ఏం కొత్తవలస




స్టేషన్‌లో జరిగిన సేఫ్టీ సెమినార్‌లో పాల్గొన్నారు, ఇది వెల్డింగ్ టెక్నిక్‌లు, భద్రతా జాగ్రత్తలు, వెల్డింగ్ కార్యకలాపాల సమయంలో భద్రతా ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతపై దృష్టి సారించింది. సెమినార్‌కు సివిల్ ఇంజనీర్లు, పర్మనెంట్ వే ఇన్స్పెక్టర్లు పిడబ్ల్యూ ఐ గాంగ్‌మెన్ హాజరయ్యారు. తరువాత లలిత్ బోహ్రా కొనసాగుతున్న అమృత్ భారత్ స్టేషన్ పనులను పరిశీలించారు ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. కొత్తవలస శృంగవరపు కోట స్టేషన్లలో స్టేషన్ యార్డ్‌లను పరిశీలించారు అల్ట్రా సోనిక్ ఫ్లా డిటెక్టర్ ఉపయోగించి రైల్వే ట్రాక్‌ల భద్రతా తనిఖీని గమనించారు. అతడు సంబంధిత అధికారులతో మాట్లాడి వారి పని జ్ఞానం మరియు భద్రతా పద్ధతులను అంచనా వేశారు.

# అదృశ్యమైన యువతి ఆచూకీ లభ్యం..

**● యువతిని కనిపెట్టి కుటుంబం చెంతకు చేర్చిన పి.ఎం. పాలెం పోలీసులు ● పోలీసుల చాకచక్యానికి, మానవీయతకు నిదర్శనం**

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

మధురవాడ పి.ఎం. పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువతి కనిపించుట లేదని కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదుపై పోలీసులు అత్యంత సున్నితంగా స్పందించారు. ఫిర్యాదు అందిన వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల నిరంతర శ్రమ, సమన్వయంతో యువతి ఆచూకీని తక్కువ సమయంలోనే గుర్తించగలిగారు. ఆమెను పూర్తి భద్రతతో పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, కుటుంబ సభ్యుల సమక్షంలో క్షేమంగా అప్పగించారు. యువతి సురక్షితంగా లభించడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకుని, పిఎంపాలెం పోలీసులపై కృతజ్ఞతలు



వెల్లువెత్తాయి. ప్రజల భద్రతే లక్ష్యంగా పని చేస్తున్న పోలీస్ శాఖ మానవీయ ముఖాన్ని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన పిఎంపాలెం పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఇలాంటి ఘటనల్లో పోలీసులు చూపుతున్న వేగవంతమైన స్పందన ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలపరుస్తోందని పేర్కొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ అవగాహన వాకథాన్

**విశాఖపట్నం, 01 ఫిబ్రవరి, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యమరియువారి ఆధ్వర్యంలో ప్రపంచ కాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాన్సర్ పైన అవగాహన కలిగించు వాకథాన్ ఆదివారం) ఉదయం 6 గంటలకు బీచ్ రోడ్డులోని కాళీమాత గుడి నుంచి. వై ఎం సి ఏ వరకు నిర్వహించారు. "యునైటెడ్ బై యునిక్" అనే అంశంతో ఈ వాకథాన్ నిర్వహించారు. శ్రేయ క్యాన్సర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఈ వాకథాన్ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో అతిధిగా పాల్గొన్న సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీమతి అనిత వంగలపూడి, హోమ్ శాఖ మంత్రివర్యుల సమక్షంలో జెండా ఊపి ఈ వాకథాన్ ప్రారంభించారు. ఈ వాకథాన్లో వైద్యులు, నర్సులు, క్యాన్సర్ బాధితులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ భాగస్వాములు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాన్సర్కు వ్యతిరేక పోరాటంలో సమాజాన్ని ఏకం చేయటం, కాన్సర్ నివారణ, కాన్సర్ ను ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స అందించటం పట్ల అందరికి అవగాహన కలిగించటమే ఈ వాకథాన్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ వాకథాన్ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, కాన్సర్ ను ముందస్తుగా గుర్తించ గలిగితే దానిని జయించవచ్చును అన్నారు. కాన్సర్ నివారణకు దానిపట్ల అవగాహన, స్క్రీనింగ్, సకాలంలో వైద్యచికిత్స అందించటం మన బాధ్యత మరియు కర్తవ్యం అన్నారు. వాకథాన్ వంటి కార్యక్రమం ద్వారా కాన్సర్ నివారణ మరియు ముందస్తు గుర్తింపు సందేశాన్ని అందరికి చేరువ చేయటంలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. హోంమంత్రి అనిత వంగలపూడి మాట్లాడుతూ, వాకథాన్ నిర్వాహకులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. ప్రజలకు కాన్సర్ పట్ల అవగాహన, ముందస్తు రోగ నిర్ధారణ మరియు క్యాన్సర్ సంరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ వారిని ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నాను" అని




అన్నారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఉ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీ కృష్ణ వున్నా గారు మాట్లాడుతూ, కాన్సర్ ముందస్తుగా గుర్తించగలిగితే తప్పక నివారించ వచ్చును అన్నారు. ముందస్తు ఆంకాలజీ, సమర్థవంతమైన కాన్సర్ సంరక్షణ మరియు సమాజానికి చేరువయ్యే కార్యక్రమాలను నిర్వహించటం ద్వారా హాస్పిటల్ తమ నిబద్ధతను ప్రకటిస్తున్నాది అన్నారు. ఆశ, ఐక్యత, ధృఢ సంకల్పం అనే సందేశంతో కాన్సర్ పైన కలసి పోరాడాలి అనే ఏకత్వంతో ఈ వాకథాన్ నందు వివిధ ఆరోగ్య సంరక్షణ సంస్థలు, వైద్య కళాశాలలు, సంఘాలు మరియు చీ+మా లు కలిసి సుమారు 5,000 మందికి పైగా వ్యక్తుల భాగస్వామ్యంతో ఈ వాకథాన్ విజయవంతంగా ముగిసినది. ఈ వాకథాన్ విజయవంతం కావటానికి తమ వంతు మద్దతు అందించిన అందరికి మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఉ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీ కృష్ణ వున్నా ధన్యవాదాలు తెలియచేసారు.

# అంబటిపై దాడి గర్హనీయం

**: ధర్మాన కృష్ణదాస్ – శాంతిభద్రతలు గాలికొదిలేశారు**

**– కూటమి ప్రభుత్వంపై మాజీ డిప్యూటీ సీఎం ధ్వజం..**



**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** గుంటూరు శివారులోని గోరంట్లలో మాజీ మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షు ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విపక్ష నేతలే లక్ష్యంగా దాడులు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన పదవి నిర్వహించిన మాజీ మంత్రిపై పోలీసుల సమక్షంలోనే కర్రలు, రాడ్లతో దాడికి పాల్పడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం 'జంగిల్ రాజ్' నడుస్తోందని ధర్మాన విమర్శించారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై లేనిపోని అసత్య ఆరోపణలు చేసి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ప్రభుత్వం.. ఇప్పుడు నిలదీస్తున్న వైఎస్సార్సీపీ నేతలపై భౌతిక దాడులకు దిగుతోందని ధ్వజమెత్తారు. "దేవుడి సన్నిధిలో పూజలు ముగించుకుని వస్తున్న నేతపై దాడి చేయడం హేయమైన చర్య. ఇది ముందస్తు ప్రణాళికతో చేసిన కుట్రగా కనిపిస్తోంది" అని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ నేతల చిత్రాలతో అపహాస్యం చేసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిని వదిలేసి, వాటిని ప్రశ్నించిన తమ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని ధర్మాన ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో హోం మంత్రి విఫలమయ్యారని విమర్శించారు. దాడికి పాల్పడిన టీడీపీ గూండాలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దొంగలను పట్టుకున్న పోలీసులు

**– రూ. 8.15 లక్షల కాపర్, అల్యూమినియం స్వాదినం – ఆరుగురు నిందలు నిందితులపై జిల్లా వ్యాప్తంగా 25 కేసులు**







**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** గత మూడు సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్న ఆరుగురు నిందితులను స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో కలిసి ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో జర్జంగి వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక స్టేషన్‌లో టెక్కలి డీఎస్పీ డి. లక్ష్మణరావు విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా బోగాపురం, పుసపాటిరేగ మండలాలకు చెందిన ఎం. రాము, నెల్లి మోహనరావు, పోతుల శ్రీను, ఎం. నాగరాజు, ఎం. శ్రీనివాస్, నెల్లి రాఘుబాబులు పలు మండలాలకు చెందిన విద్యుత్ ట్రాన్సుఫార్మర్‌కు చెందిన కాపర్, అల్యూమినియం దొంగతనంగా తీసేవారు. వీరితో రాము ఎలక్ట్రికల్ పనులు బాగా తెలిసిన వాడు కావడంతో మిగతా ఐదుగురుతో కలిసి సులభంగా దొంగతనాలు చేసేవారు. పట్టుబడిన నిందితులనుంచి 607 కేజీలు రాగి, 20 కేజీలు సిల్వర్, ఆరు సెల్‌పోన్లు, ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. వీరిపై సుమారు 25 కేసులు నమోదు కాగా, కోటబొమ్మాళిలో ఎక్కువగా ఏడు కేసులు, లావేరు, జలుమూరు, టెక్కలి, మందస మండలాలలో మూడేసి చొప్పున్న కేసులు అలాగే జేఆర్ పురం రెండు, నందిగాం, ఎచ్చెర్ల, పాతపట్నం, కవిటి ఒక్కొక్కటి కేసులు నమోదు అయ్యాయి. అయితే నిందితులు వారు వినియోగించే ఆటోను, ద్విక్రవాహనంపై ఎలాంటి అనుమానాలు లేకుండా నెంబర్లు కూడా కనిపించకుండా తిరిగేవారు. గ్రామ శివారు గల ట్రాన్సుఫార్మల్‌లు గుర్తించి దొంగతనాలకు పాల్పడి ఎక్కువ రేటు ఉన్నప్పుడు అమ్ముకోవాలని ఉద్దేశంతో దాచి ఉంచారు. టెక్కలి రూరల్ సిఐ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా వీరిపై నిఘా ఉంచామని, దీనిలో భాగంగానే ఆదివారం కూడా ఎక్కడెక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లును గుర్తించేందుకు రెక్కీ వేస్తుండగా ఎస్ఐ వి. సత్యన్నారాయణ, కానిస్టేబుల్ బాలరాజు, చంద్రశేఖర్‌లు జర్జంగి జాతీయ రహదారి వద్ద చకచక్యంగా వీరిని పట్టుకున్నారు. వీరు అరుగురు పైన కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని డీఎస్పీ తెలిపారు. వీరిని పట్టుకున్న ఎస్ఐ వి. సత్యన్నారాయణ, కానిస్టేబుల్ బాలరాజు, చంద్రశేఖర్‌లను ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పాఠశాలే ఇల్లు – ఉద్యోగమే పరమావధి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** పాఠశాలే ఇల్లు – ఉద్యోగమే పరమావధిగా భావించిన మోడల్ ప్రైమరీ స్కూల్ జలుమూరు నందు పనిచేస్తున్న మెండ రామారావు పాఠశాల నందు ఉదయం 8:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు బోధనా కార్యక్రమాలలో నిమగ్నమై ఉంటారు. అంతేకాకుండా సెలవు దినాలలో సైతం పాఠశాలలోని మొక్కలను సంరక్షిస్తూ, పాఠశాలను పరిశుభ్రముగా ఆహ్లాదకరముగా తయారు చేశారు. సరిగ్గా రెండు సంవత్సరాల కిందట మండలములోనే అపరిశుభ్రంగా ఉన్న పాఠశాలలను నేడు రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దగలిగారు. వీటన్నిటి కారణము అతను పట్టుదల, శ్రమ అని చెప్పవచ్చును. ఆయన కృషి గణనీయమైనదని గ్రామస్తులు, మండల విద్యాశాఖ అధికారులు కొనియాడుతూ ఉంటారు.







# నిర్మలమ్మ బడ్జెట్ భేష్

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** వరుసగా తొమ్మిదవ సారి కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, రైతులు, యువత మీద ప్రత్యేక దృష్టి పెడుతూ కూర్పు చేశారని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర బడ్జెట్ పై ప్రసంశల జల్లు కురిపిస్తూ ప్రకటన విడుదల చేశారు. విదేశీ యాత్రలపై పన్ను తగ్గింపు జరగడం.. పౌర విమానయాన రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి వికసిత్ భారత్ లక్ష్యాలను మరింత వేగంగా చేరుకునేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. పౌర విమానాల విడిబాగాలపై పన్ను తగ్గించడంతో పాటు, తన శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి కోలుకునేలా తోడ్పాటు అందివ్వడం శుభపరిణామం అని అన్నారు. ఈసారి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026–27 కేంద్ర బడ్జెట్, స్థిరమైన ఆర్థిక విధానంతో పాటు పెట్టుబడులు, సంస్కరణలపై బలమైన దృష్టి పెట్టడం ద్వారా, భారతదేశానికి మరింత ప్రగతిని, సుస్థిర అభివృద్ధిని తీసుకురాగలిగిందని రామ్మోహన్ నాయుడు అన్నారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం సామాన్యులను మరింత ఆకట్టుకుందని తెలిపారు. ఏడు నగరాల మధ్య హై స్పీడ్ కారిడార్లు, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ, డేటా సెంటర్ల ఏర్పాటుకు తోడ్పాటు అందివ్వడం.. ఇలా ప్రతీ అంశం ప్రగతిని సూచిస్తోందని అన్నారు. ప్రస్తుత ప్రపంచ అస్థిరతల నడుమ కూడా, ప్రభుత్వం బలమైన స్థిరమైన ఆర్థిక విధానాన్ని పాటిస్తోందని, 2026--27 కి కేంద్ర పెట్టుబడులను గతంలో కంటే అధికంగా 12.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా ప్రభుత్వం తన విజన్ ను స్పష్టం చేసిందని అన్నారు. ఈ పెట్టుబడులు తన శాఖా పరిధిలోని పౌర విమానయానం, విమానాశ్రయాలతో పాటు రైల్వేలు, రహదారులు, పోర్టులు, లాజిస్టిక్స్, పట్టణ మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లపై ఉన్నాయని అన్నారు. ఇది ఉపాధి, పెట్టుబడులు, పెట్టుబడిదారు విశ్వాసానికి సహాయపడుతుందని స్పష్టం చేశారు. ప్రతీ జిల్లాలో బాలికల వసతి గృహం. గొప్ప ఆలోచన అని అన్న రామ్మోహన్ నాయుడు.. బాలికా విద్య మరింత ఉన్నతంగా ప్రకాశిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తూ నిర్మలమ్మ పద్దులు ఉండటం, అందులో ఆంధ్రప్రదేశ్ కు సైతం సింహ భాగం కేటాయింపులు జరగడం ఆనందంగా ఉందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన పంటగా ఉన్న కొబ్బరికి తోడ్పాటు అందించే విధంగా కొబ్బరి ప్రోత్సాహక పథకం.. ఉద్దాన ప్రాంతానికి మళ్ళీ పూర్వ వైభవాన్ని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీడి పంటకు సైతం తోడ్పాటు అందించే విధంగా కేటాయింపులు ఉండటం శుభపరిణామం అని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న కృష్ణ చైతన్య..

**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం వైసీపీ యువ నేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య కుటుంబ సమేతంగా ఆదివారం నాడుతిరుమలలో కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని స్వామి వారిని కోరుకున్నారు.






## పాలకొండలో వైభవంగా శ్రీ లలితా సహస్ర నామ పారాయణ మహాయజ్ఞం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా సమేత సకల దేవతాలయంలో ఆదివారం ఉదయం శ్రీ లలితా సహస్ర నామ పారాయణ మహా యజ్ఞం అత్యంత వైభవంగా జరిగింది. మాఘ మాస పవిత్ర ఘడియల్లో అమ్మవారిని పసుపు, కుంకుమ, పుష్పాలతో అర్చించడం వల్ల అఖండ సౌభాగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని భక్తుల నమ్మకం. ఆలయ ధర్మకర్త కొండబాబు పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శరత్ బాబు ఆధ్వర్యంలో ఈ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల సామూహిక స్తోత్ర పఠనంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# కూటమి మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

**– కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే అభివృద్ధి గాడిలో పడింది – నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**







**పార్వతీపురం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, దీనికి నిదర్శనమే ఈ శాశ్విత భవన నిర్మాణలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం పట్టణం చాకలిబెలగాంలో రూ. 3కోట్లతో నిర్మాణం చేపట్టనున్న ప్రభుత్వ బాలుర వసతిగృహ సముదాయానికి ఎమ్మెల్యే విజయచంద్ర శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు వంద మంది విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన వసతిగృహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందనన్నారు. ఎస్సీ విద్యార్థులకు సంబంధించి ఈ వసతిగృహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తొమ్మిది వసతిగృహాలు మంజూరైతే అందులో ఒకటి మన పార్వతీపురం మన్యం జిల్లాకు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి, సోషల్ వెల్ఫేర్ మంత్రికి కోరగా, మనకు ఈ వసతిగృహాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మన ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వంలా కల్తీ ప్రభుత్వం కాదని, మద్యాన్ని ఆఖరికి దేవుని లడ్డూ కూడా కల్తీచేసిన పాపిస్టు వాళ్లని, అన్ని తప్పులూ చేసిన ఘనమైన పేరు తెచ్చుకున్న ఘనత గత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మరో ఏడాదిలో జిల్లాకు రావాల్సిన అన్ని భవనాలను తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నానని అన్నారు. పార్వతీపురం నియోజకవర్గం మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేస్తున్నానన్నారు. నేను చేస్తున్న అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

**– అరుకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ బత్తిన మోహన్**



**సీతానగరం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** విజయవాడలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో పిసిసి అధ్యక్షులు వారితో పాల్గొన్న ఇంచార్జ్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బచావో సంగ్రహ్ కార్యక్రమములో ఎంజిఎన్ ఆర్ఇజిఎ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఫిబ్రవరి 2వ తేదీ నుంచి అనంతపూర్ జిల్లా నుంచి ప్రారంభించనున్నారు 30వ తేదీన విజయవాడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర షెడ్యూల్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా యాత్ర నిర్వహించనున్నట్లు యాత్ర పర్యటనలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కూడా త్వరలో రానున్నట్లు అరకు పార్లమెంట్ కోఆర్డినేటర్ బత్తిని మోహన్ తెలిపారు ఈ కార్యక్రమంలో విజయవాడ సమావేశానికి జిల్లా సీనియర్ నాయకులు తీళ్ల గౌరీ శంకర్రావు, చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, పాలక రంజిత్ కుమార్, గుంట రాజ్ కుమార్, పాడి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

**– గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు**

**– విద్యార్థుల పుస్తక పఠనం అలవర్చుకోవాలి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా చదవడం మాకిష్టం కార్య క్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయో గపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయంలో జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించ డంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయం నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పవిత్ర నాగావళి నదిలో ఘనంగా శ్రీచక్రతీర్థస్నానం

**– ఈఓ బండ్లమూడి శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పకీరునాయుడు – కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**

**– గోవింద నామస్మరణతో మార్మోగిన తోటపల్లి – టిటిడిఎస్టి వ్యవస్థాపకులు పారినాయుడు తదితరులు**







**గరుగుబిల్లి ఫిబ్రవరి1, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం, ఉత్తరాంధ్ర లో చిన తిరుపతిగా పేరుగాంచిన స్వయంభు శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం పవిత్ర నాగావళి నదిలో శ్రీచక్రతీర్థ స్నానం కార్యక్రమమును ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు.

ఉదయం సుప్రభాత సేవ,నిత్యారాధన, విశేషహోమ ములు, బాలభోగం,శ్రీచూర్ణోత్సవం తదితర పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. ఉదయం 9 గంటల కు శ్రీభూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పల్లకిలో వేద మంత్రోచ్చారణ, మంగళవాయి ద్యాలతో, భక్తులు హర్షద్వనాల మధ్య గోవిందనామస్మరణతో తిరువీధి మహో త్సవ కార్యక్రమం జరిగింది.అనంతరం పవిత్ర నాగావళి నదీ తీరమున ఉత్సవమూర్తులకు విశేష అభిషేకములు జరిపించిన తదుపరి శ్రీచక్రతీర్థ స్నానం కార్యక్ర మమును పాంచరాత్రగమ శ్రీమాన్ జొన్నాడ భట్టరుహరికృష్ణమాచార్యు లు,శ్రీమాన్ రేజేటి పార్థసారదాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మాన్ వివి అప్పలాచార్యులు, వివి శశిధర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వ హణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు.పవిత్ర నాగావళి నదిలో శ్రీచక్ర తీర్థస్నానం కార్యక్రమం సంద ర్భంగా నిర్వహించిన పూజా కార్యక్ర మాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు దేవస్థానం అధికారులు మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు ఉచిత ప్రసాదమును అందజే శామని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తోట పల్లి ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, టి టి డి ఎస్ టి వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు,దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వందేమాతరం శతగళార్చన-పరిమళించిన దేశభక్తి



**విజయనగరం టౌన్ ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో సంస్కార భారతి విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షురాలు చివుకుల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వందేమాతరం శతగళార్చనతో దేశభక్తి పరిమళించింది. విజ్ఞాన భారతి పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు భాషా పరిరక్షణసమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ స్వరాజ్య ఉద్యమ నేపథ్యంలో పెల్లుబికిన వందేమాతరం భారత జాతి చైతన్యాన్ని పట్టి ఊపిందని, వందేమాతరం భగవద్గీత అంత పవిత్రమైనదని వందేమాతరం మన రక్తంలోనే ఉందని అన్నారు.

కార్యక్రమాన్ని ఆర్ ఎస్ ఎస్ సంఘ్ పరివార్ సంయోజకులు చెరుకూరి శ్రీధర్, విజ్ఞాన భారతి ప్రధానోపాధ్యాయురాలు విమల జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొనగా విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథి సముద్రాల గురుప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు, జ్ఞాపికలు అందచేసారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా మహారాజా ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల అధ్యాపకురాలు మహాలక్ష్మీ, ప్రముఖ రచయిత్రి కొంకేపూడి అనూరాధ వ్యవహరించారు. ఈ సమావేశంలో సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి కుప్పా సావిత్రి, ఉపాధ్యక్షులు డి.రవికుమార్, కోశాధికారి సాలూరు సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# గాణగాపూర్ సంగమంలో సిరమ్మ కుటుంబం పుణ్యస్నానం

**విజయనగరం, టౌన్ ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** మాఘ పౌర్ణమి సందర్భంగా ప్రసిద్ధ దత్తాత్రేయ క్షేత్రంలో భీమా, అమర్జా నదుల సంగమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పుణ్యస్నానం ఆచరించారు. తన భర్త ప్రదీప్ నాయుడు, అత్త పద్మ, తల్లి మజ్జి పుష్పాంజలి, అత్తలు అమృత వల్లి, రమలతో కలిసి పుణ్యస్నానం చేసారు.



# ఇది వికసిత్ భారత్ బడ్జెట్

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి శ్రీనివాస్



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ కేవలం తక్షణ ప్రయోజనాల కోసం కాకుండా, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టే 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఉందని విజయనగరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఉల్లి వీధిలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ఎన్నికల తాయిలాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా దేశ దీర్ఘకాలిక వృద్ధిని, ముఖ్యంగా యువశక్తిని, పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు వేసిందని కొనియాడారు. సాంకేతికత ఆధారిత అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, తయారీ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా పారిశ్రామిక హబ్‌ల ఏర్పాటుకు కేంద్రం మొగ్గు చూపిందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగానికి ప్రకటించిన రూ. 10 వేల కోట్ల గ్రోత్ ఫండ్ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కొత్త ఊపిరి పోస్తుందని, మైక్రో యూనిట్లకు కూడా ప్రత్యేక నిధులు కేటాయించడం ద్వారా స్థానిక పారిశ్రామికవేత్తలకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ఈ బడ్జెట్‌లో సానుకూల అంశాలు ఉన్నాయని, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రత్యక్షంగా మద్దతు తెలపడం రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చార్టర్డ్ అకౌంటెంట్ పీఎస్వీ రామారావు మాట్లాడుతూ ఈ బడ్జెట్‌ను విశ్లేషిస్తూ, ఇది ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే దిశగా సాగిందని పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణ మందులపై కస్టమ్ డ్యూటీ రద్దు చేయడం వంటి నిర్ణయాలు సామాన్యులకు భరోసానిస్తాయని, విదేశీ ప్రయాణాలు, విద్యా ఖర్చులపై టీడీఎస్ రేటును 5 శాతం నుండి 2 శాతానికి తగ్గించడం మధ్యతరగతికి ఊరటనిచ్చే అంశమని తెలిపారు. అయితే, ఆడిట్ నివేదికల సమర్పణలో జాప్యం జరిగితే విధించే జరిమానాను రూ. 75 వేల నుండి ఏకంగా రూ. 1.5 లక్షలకు పెంచడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగరం వంటి పట్టణాల్లోని చిన్న వర్తకులకు ఇది పెను భారంగా మారుతుందని, పన్ను వివాదాల పరిష్కారానికి కేంద్రం తీసుకొచ్చిన వెసులుబాట్లు బాగున్నా, పెనాల్టీల విషయంలో పునరాలోచించాలని వారు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

# మృతుడు సత్యం చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, ఫిబ్రవరి 01 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి పట్టణంలో అల్వార్ వీధిలో గడి బంటు నారాయణ రావు (పంచాయతీ సెక్రెటరీ) తండ్రి సత్యం పెద్ద కార్యంకి వెళ్లి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆయనతోపాటు సోదరులు విజయనగరం జిల్లా వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీ శంబంగి వేణుగోపాల నాయుడు గారు, అడ్వకేట్ రూంకన ప్రసాదు ఉన్నారు.

# విశాలాంధ్ర సంచార వాహనంలో పుస్తకాలు అమ్మకాన్ని ప్రారంభించిన సిఐ నారాయణరావు



**బొబ్బిలి, ఫిబ్రవరి 01: మేజర్ న్యూస్ :** విశాలాంధ్ర సంచార వాహనం పుస్తకాలు అమ్మకాలు ప్రారంభించిన పట్టణ సీఐ కింతలి నారాయణరావు విశాలాంధ్ర సంచార వాహనం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సీఐ కింతలి నారాయణరావు అన్నారు. పట్టణం తహశీల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ దరిలో విశాలాంధ్ర సంచార పుస్తకాలయం అమ్మకాలు ప్రారంభాన్ని పట్టణ సీఐ కింతలి నారాయణరావు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ సంచార వాహనంలో పుస్తకాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, పట్టణ సిపిఐ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, పార్వతిపురం మన్యం జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోను రవీకూమార్, బొబ్బిలి మండల సిపిఐ కార్యదర్శి తాడంగి ఎండు దోర, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గొల్లపల్లి తౌడు, గర్భాపు రమేష్, వెంపలి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలే శాశ్వత గుర్తింపు



**బాడంగి, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** విధి నిర్వహణలో చేసిన ఉత్తమ సేవలే వ్యక్తికి మంచి గుర్తింపును ఇస్తాయని బాడంగి మండల ఎంపీపీ యజ్జల లక్ష్మి, వైస్ ఎంపీపీలు పాలవలస గౌరు, సింగిరెడ్డి భాస్కరరావు, జడ్పీటీసీ రామారావు, ఎంపీడీవో ఎస్. రామకృష్ణ, అడ్మిన్ ఆఫీసర్ శ్రీలక్ష్మి తదితరులుఅన్నారు. ఆదివారం బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పదవీ విరమణ పొందిన ఏ. సూర్యనారాయణకు ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూర్యనారాయణ 1987 నుండి 2026 వరకు సుమారు 39 సంవత్సరాల పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిబద్ధతతో విశేష సేవలు అందించారని ప్రశంసించారు. ఆయన అంకితభావంతో చేసిన సేవలే ఆయనకు మంచి గుర్తింపునిచ్చాయని పేర్కొంటూసూర్యనారాయణ సేవలను కొనియాడారు. సూర్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, బాడంగి ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కండి రమేష్, మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, సన్మాన గ్రహీత సూర్య నారాయణ బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం చదవడం మాకిష్టం



**తెర్లాం ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం అన్న కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు డాక్టర్ హుస్సేన్ భగత్ సింగ్ వంటి వీరగాథలు చదివి వినిపించారు .అదేవిధంగా హాస్య కథలు నీతి కథలు ఆలీబాబా 40 దొంగలు వంటి కథలను కూడా వివరించారు. చిల్డ్రన్ క్లబ్ ఏర్పాటు చేసి పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి 'సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్' అమలు

## ఎంపీడీవో ఎస్.రామకృష్ణ



**బాడంగి, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాడంగి మండలంలోని 25 పంచాయతీల పరిధిలో 'సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్' ను ఫిబ్రవరి 2వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ఎంపీడీవో ఎస్.రామకృష్ణ తెలిపారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ కార్యక్రమం సోమవారం నుండి అధికారికంగా ప్రారంభం కానుందని చెప్పారు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నెల 2వ తేదీ నుంచి వచ్చేనెల 26వ తేదీ వరకు మండలంలోని 41 గ్రామాలకు సంబంధించిన 484 త్రాగునీటి చేతి పంపులు, 41 గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. వేసవికాలంలో ఎటువంటి నీటి ఎద్దడి తలెత్తకుండా, అన్ని గ్రామాల్లో సురక్షితమైన, స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రజల సహకారంతో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.ఎస్ శేఖర్ రావు టీం అన్ని గ్రామాల్లోనా సేవలు అందిస్తుందని ఈ కార్యక్రమం పూర్తి స్థాయిలో ఫలితాలు సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన ఖాదర్ షా 67వ సందల్

## - మూడు దినాల్లోనూ లక్షకు పైగా పోటెత్తిన భక్త జనం.. - లంగర్ ఖానాలో నిర్విరామంగా సాగిన అన్న సమారాధన..






**విజయనగరం ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** పట్టణంలోని బాబామెట్టలో గల ప్రముఖ సూఫీ క్షేత్రం ఖాదర్ బాబా దర్గా, దర్బార్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న సూఫీ మహనీయులు హుజూర్ హజరత్ బాబా సయ్యద్ ఖాదర్ వలి 67 వ ఉరుసు మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. గురువారం మొదలైన ఈ ఉత్సవాలకు దేశ నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు, ప్రముఖులు విచ్చేసి బాబా వారికి మొక్కులు చెల్లించుకున్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు(ఖలీల్ బాబు) పర్యవేక్షణలో జరిగిన ఈ ఉరుసు ఉత్సవాలకు దక్షిణ భారత దేశ సూఫీ పరంపర వారసులు, హజరత్ ఖాదర్ బాబా వారి ప్రియ శిష్యులు, అలుపెరుగని అన్నదాత హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా దర్గా దర్బార్ పీఠాధిపతి ముహమ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరీ బాబా (చీమలపాడు) విశిష్ట అతిథిగా విచ్చేసి, సూఫీ సాంప్రదాయ ఉరుసు క్రతువును ఘనంగా నిర్వహించారు. గురువారం గుషల్ (పవిత్ర శుద్ధి) కార్యక్రమంతో ఉరుసు మహోత్సవాలు మొదలు కాగా, శుక్రవారం ఖాదర్ బాబా వారి చిత్రపటంతో నగరపుర వీధుల్లో సాగిన సందల్ (ఊరేగింపు) కన్నుల పండుగగా, ఆధ్యాత్మిక శోభాయమానంగా జరిగింది. చివరి రోజు శనివారం ఖాదర్ బాబా దర్గా సన్నిధిలో నాగపూర్, కటక్, స్థానిక ఆబాద్ వీధి సూఫీ గజల్ గాయకులు, ఫకీర్ మేళా బృందాలతో ఆధ్యాత్మిక ఖవాలీ వీనుల విందుగా జరిగింది. అనంతరం దర్గాలో ఖాదర్ బాబాకు చాదర్ సమర్పణ చేసి ఉత్సవాల ముగింపు చిహ్నంగా జెండా ఎగురు వేశారు. భక్తులకు బాబా వారి శేష వస్త్రాలు, ప్రసాదం(తబురుక్) పంపిణీతో ఖాదర్ బాబా వారి 67వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

**మూడు దినాల్లోనూ..లక్ష మందికి పైగా..!**

బాబామెట్ట హజరత్ ఖాదర్ బాబా వారి క్షేత్రంలో ప్రత్యేక విశేషం దివ్యన్న సమారాధన. ఉరుసు సందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన ఈ భారీ దివ్యన్న సమారాధన గురువారం ఉదయం మొదలై, శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. లక్ష మందికి పైగా భక్తులు ఈ మూడు రోజుల్లో అన్న ప్రసాదం(బిర్యానీ, మాంసం, కట్టా)ను సంతృప్తిగా స్వీకరించారు.

కాగా సూఫీ మార్గంలో అన్నదానం ఒక మహా పవిత్ర యజ్ఞం వంటిది. అత్యంత పవిత్రమైన, కఠోరమైన ఈ అన్నదాన క్రతువును హజరత్ ఖాదర్ బాబా వారు తాము నడయాడిన రోజుల్లోనే ఈ క్షేత్రంలో మొదలు పెట్టారు. నాడు తమ కష్టాలు, ఈతి బాధలు చెప్పుకోవడానికి మహారణ్యం లాంటి బాబా మెట్టలో ఉన్న తన వచ్చిన భక్తులు, అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఖాదర్ బాబా వారు ఈ పవిత్ర అన్న సమారాధనను ఆరంభించారు. ఈ మహా క్రతువుని ఖాదర్ బాబా వారి ఉపదేశంగా స్వీకరిస్తూ వారి ప్రియ శిష్యులు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా (చీమల పాడు బాబా) వారు అటు చీమల పాడులోనూ, ఇటు విజయనగరం ఖాదర్ దర్బార్ లోనూ దాదాపు అరవై ఆరేళ్ల పాటు నిర్వహించుకుంటూ వచ్చారు. తమ తండ్రితో పాటు ఇదే మార్గంలో కొనసాగుతున్న అతావుల్లా బాబా వారి కుమారులు ఖ్వాజా బాబా , జాఫర్ బాబు, ఖాదర్ బాబు, సోదరి బుగ్దాద్ చీమలపాడు దర్గా దర్బార్ లో




నిత్య అన్నదాన క్రతువును నిర్వర్తిస్తుండగా, విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లిగా ఖలీల్ బాబు ఈ మహా అన్నదాన యజ్ఞంను అనేక వ్యయ, ప్రయాసలకు ఓర్చి కొనసాగిస్తున్నారు. విచ్చేసిన ప్రముఖులు: మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉరుసు మహోత్సవాలకు వేలాది మంది భక్తులతో పాటు ప్రముఖులు, రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నత అధికారులు విచ్చేసి బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. తమ స్వహస్తాలతో భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జిల్లా రెవెన్యూ అధికారి మురళీ, రాష్ట్ర శాసన ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, సంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రామ ప్రసాద్ దంపతులు మాజీ ఎమ్మెల్సీ రఘువర్మ, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, రాజకీయ ప్రముఖులు పెదబాబు, అవనాపు విక్రమ్, రాజేష్ వర్మ, ఐవీపీ రాజు, సీతం విద్యా సంస్థల డైరెక్టర్ శశిభూషణ్ రావు, ట్రిపుల్ ఈ సర్వీసెస్ ఎం.డీ వెన్నెల చంద్ర శేఖర్ విజయనగరం సబ్ డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ గోవిందరావు తదితరులు ఉత్సవాలకు విచ్చేసి భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. లక్షలాది మంది హాజరైన ఈ మూడు రోజుల ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా విజయనగరం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి శ్రీనివాస్ రావు వంద మంది పోలీస్ సిబ్బంది, సాంకేతికతతో పటిష్ట బందోబస్తును నిర్వహించారు. ఉరుసు మహోత్సవం ఘనంగా జరగడానికి సహకరించిన భక్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ, సామాజిక సేవా ప్రముఖులు, అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ యంత్రాంగం, కార్పొరేషన్ ఉద్యోగులు పారిశుధ్య కార్మిక సిబ్బందికి, దర్గా, దర్బార్ సేవకులకు ధర్మ కర్త ఖలీల్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

# అంబటి రాంబాబుపై దాడి అమానుషం:వైసీపీ



**చీపురుపల్లి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై హత్యా ప్రయత్నం చేయడంపై వైసీపీ నాయకులు ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా వైస్సార్ పార్టీ ప్రచారవిభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, దన్నాన జనార్దన్, ఎం విఎస్ఎన్ రాజు, గవిడిసురేష్ ఆది వారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రశ్నించే వారిని అంతమొందించడమే చంద్ర బాబు రెడ్ బుక్ రాజ్యాంగమని, రాష్ట్రం లో ఆటవిక రాజ్యం నడుస్తోందని భీహార్ కన్నా ఘోరంగా ప్రతిపక్ష నాయకులు మీద హత్యాయత్నం చెయ్యడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఇది ప్రజాస్వామ్య దేశంలో మానవ హక్కులకే భంగం కలిగించే విషయ మని సామాన్య ప్రజలు కూడా రోడ్లమీద తిరగడానికి భయపడే విదంగా రౌడీ రాజ్యం నడుస్తోందన్నారు, మాజీ మంత్రి విడుదల రజని మీద కూడా తెలుగుదేశం నాయకులు దాడులు చేసారని, పోలీస్ లు ఉండగానే వారి ఆధ్వర్యంలో అంబటి రాంబాబు ఇంటిమీద దాడి చేసి ఇల్లు తగలబెట్టి, కారు కూడా ధ్వంసం చేసారని, దీనికి భాద్యత వహించి పల్నాడు జిల్లా ఎస్పీ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు ముష్కారుల్లా వ్యవహారిస్తున్న తీరు చాలా శోచనీయమని దీనికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. లడ్డు వ్యవహారం కూటమి నాయకుల కుట్రని సుప్రీం కోర్ట్ కి సిబిఐ సమర్పించిన నివేదిక తేటతెల్లం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలకు పూర్తి నిజాలు తెలియడం వలన కూటమి ప్రభుత్వానికి సమా ధానం చెప్పుకోలేని స్థితిలో ఆ విషయాన్నీ పక్క త్రోవ పట్టించడానికి అంబటి రాంబాబు పై దాడి చేయడమే కాకుండా అయనపై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయడం శోచనీయమన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేత కల్లేపల్లి



**లక్కవరపుకోట-ఫిబ్రవరి-1(మేజర్ న్యూస్) :** మండలంలోని కల్లేపల్లి గ్రామంలో శ్రీ సదానందేశ్వర విజయకేశవ అభయ ఆంజనేయ స్వామివార్ల తీర్ధ మహోత్సవం సందర్భంగా పదిరోజులు పాటు నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కల్లేపల్లి నిలిచింది. మొత్తం 35 టీములు పాల్గొంటే అందులో మొదటి స్థానం కల్లేపల్లి,ద్వితీయ స్థానం కరిచిన్నయ్యపాలెం, మూడువ స్థానం కొత్తూరు జట్లు సంపాదించాయి. విజేతలకు నిర్వాహక కమిటీ పదివేలు, ఐదువేలు, మూడువేలు చప్పున నగదు బహుమతి అందజేసారు.

# మా భూములకు రక్షణ కల్పించండి

## నాయకులను కలసి వినతులు ఇచ్చిన ముంజేరు రైతులు



**భోగాపురం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు చెందిన కంపెనీలు ఏర్పాటు చేసేందుకు తమ భూములే లక్ష్యంగా వస్తున్నారని తక్షణమే అటువంటి చర్యలను వెనక్కి తీసుకోవాలంటూ ముంజేరు గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే జిల్లాలోని పలువురు నాయకులను కలిసి వినతులు అందజేయడం తెలిసిన విషయమే. ఇదే క్రమంలో ఆదివారం మంత్రి కొండపల్లి శ్రీనివాసరావును కలిసి రైతన్నల గోడును విన్నవించుకున్నారు. అక్కడి నుంచి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ను కలసి మండలంలోని జరుగు తున్న పరిస్థితిని తెలియజేశారు. జిల్లాస్థాయి అధికారులు కొందరు ప్రైవేటు సంస్థలకు చెందిన యజమానులతో వచ్చి భూముల సర్వే అంటూ చూపించడం పై తామంతా ఆందోళన చెందుతున్నామని తక్షణమే మా ప్రాంతంలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## మండల వైఎస్ఆర్సీపీ యువజన అధ్యక్షుడుగా ఏక్నాథ్



**రామభద్రపురం, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** మండల వైఎస్ఆర్సీపీ యువజన అధ్యక్షుడుగా పత్తిగుళ్ల ఏక్నాధ్ను నియమిస్తూ జిల్లా వైసీపీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వైసీపీ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నం దుకు ఈ పదవి ఏక్నాధ్ను వరించింది. ఈ సందర్భంగా ఏక్నాధ్ మాట్లాడుతూ మం డలంలోని 22 గ్రామ పంచాయతీల్లోను వైసీపీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, తనకు ఈ పదవి రావడానికి సహకరించిన బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే సంబంగి వెంకట అప్పలనాయుడు రామభద్రపురం యపిపి చొక్కాపు లక్ష్మానరావు జెడ్పిటిసి అప్పికొండ సరస్వతమ్మ కృ.చింతల సింహాచలనాయుడు డి.పైడిరాజు కుతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా అంబటి వ్యాఖ్యలు

### రాష్ట్రము నుండి తరిమికొట్టే పరిస్థితి వస్తుంది జాగ్రత్త

### అంబటి వ్యాఖ్యలపై మండిపడ్డ బంగార్రాజు



**భోగాపురం, ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్) :** వయసు పెరిగి, మతిభ్రమించిన వైకాపా నేత అంబటి రాంబాబు మాటల ను చూస్తుంటే ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా ఉన్నట్లు ఉన్నాయని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను బంగార్రాజు తీవ్రంగా ఖండించారు. భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నోరు ఉంది కదా అని మహనీయులపై దుర్భాషలాడితే రాష్ట్రం నుండి నిన్ను తరిమి కొట్టాల్సిన పరిస్థితి వస్తుందని రాష్ట్ర ప్రజానీకమే బాహాటంగా చెబుతున్నారు. హెచ్చరించారు. మీ కుటుంబీకులు సైతం నిమీద ఉమ్ము ఊసే పరిస్థితికి దిగజారే అంతగా నీ రాజకీయం ఉందని, రాజకీయమంటే నీతిమాలిన మాటలు ఆడడం కాదని నీతి నిజాయితీతో కూడిన రాజకీయం చేయడం మా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్ద చూసి నేర్చుకోవాలంటూ సూటిగా చెప్పారు.

## అయ్యప్ప స్వామి సేవ పీఠం సభ్యులు సమావేశం



**కొత్తవలస. ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల అయ్యప్ప స్వామి సేవ పీఠం సభ్యులు గురు స్వామి పైల దేవుడు స్వామి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సమావేశం అయ్యారు ఈ సందర్భంగా దేవుడు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవ పీఠం తరపున రాబోయే రోజుల్లో కొన్ని సేవా కార్యక్రమాలను చేయాలని. అదేవిధంగా రాబోయే అయ్యప్ప స్వామి జన్మదినాన పురస్కరించుకొని భారీ అన్న సమారాధన ఏర్పాటుకు సభ్యులందరూ సహాయ సహకారాలు అందిం చాలన్నారు. ముఖ్యంగా అయ్యప్ప స్వామి సేవ పీఠం అంటే ఈ పీఠంలో ఉన్న వారందరూ ఎంతో కొంత సేవాదృక్పథంతో ఉన్న వారిని కనుక రాబోయే రోజుల్లో సేవ పీఠం తరపున కొన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పీఠం సభ్యులకు సూచించారు. ఇకనుండి ప్రతినెల 20వ తారీఖున సమావేశం ఉంటుందని ఆ సమావేశంలో సభ్యులకు ఏమైనా సమస్యలు వచ్చినట్లయితే ఆ సమావేశంలో తెలపాలని సభ్యులకు సూచించారు. ప్రతినెల సభ్యులు ఎంతో కొంత మూలధనాన్ని చేకూర్చినట్లైతే చేయబోయే సేవా కార్యక్రమాలకు ఉపయోగం ఉంటుందని కనుక ప్రతి ఒక్క సభ్యులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని సహాయ సహకారాలు అందించాలని. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రాడ్ బెండు శీను. పంతులు శ్రీను. లాయర్ గాడి వాసుదేవరావు. నాని. చిన్న. సోంబాబు. కార్పెంటర్ శ్రీను. భవిరిశెట్టి సూరిబాబు. అప్పలరాజు. గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతగుండం యాత్ర

**రామభద్రపురం, ఫిబ్రవరి 1 (మేజర్.న్యూస్) :** మండల పరిధిలోని పాడివానివలస గ్రామ సమీపంలోని సీత గుండం యాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏటా మాఘ పౌర్ణమి సందర్భంగా ఇక్కడ వెలసిన సీతారాములకు పూజలు, అభిషేకాలు పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సుమారు 83 సంవత్సరాల నుంచి ఈ సీత గుండం యాత్రను ఈ ప్రాంత ప్రజలు ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఇక్కడ





భూమిలో నుంచి వచ్చిన జలంతో స్నానం చేస్తే అంటు రోగాలు నాశనం అవుతాయని ప్రజల ప్రగాఢ విశ్వాసం. ఈ ప్రాంతంతోపాటు బొబ్బిలి, పాచిపెంట, మక్కువ, దత్తిరాజేరు, మెంటాడ మండలాల నుంచి కూడా ఈ యాత్రకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఆలయధర్మ కర్త.బోనీ.కృష్ణమూర్తి .మహా అన్న. దానము.నిర్వహించారు.అమ్మవారు దగ్గర పాతరేగ శ్రీరామ్. భక్తుభజన.మండలి చెక్కభజన.. రామనామ.పాటలు. నిర్వహించారు.రాత్రి కిసాంస్కృతిక కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అలాగే నిర్వాహకులు ఉచిత అన్నప్రసాదాన్ని కూడా పంపిణీ చేశారు.

## గ్రామస్థాయిలో పార్టీ బలపేతమే లక్ష్యంగా కమిటీలు ఏర్పాటు



**గుర్ల, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** గ్రామస్థాయిలో పార్టీ తమ లక్ష్యంగా గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు.ఆదివారం పాలవలస గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జి, రాష్ట్ర ఆర్టిఐ వింగ్ కార్యదర్శి కెంగువ మధుసూదన్ రావు, సూర్యం నేతృత్వంలో గ్రామ కమిటీలు, గ్రామ అనుబంధ కమిటీలు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు మాట్లాడుతూ గ్రామ కమిటీ ఏర్పాటు లో అన్ని వర్గాల, మతాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టి, బీసీ, సోషల్ మీడియా, మహిళ విభాగం, విద్యార్థి విభాగం, రైతు విభాగాలకు ప్రత్యేక కమిటీలు నియమించామని చెప్పారు.విపక్ష నేత బస సత్యనారాయణ సూచన మేరకు గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను సూచనలు మేరకు కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు బుర్లె, శ్రీనివాసరావు, వల్లూరు రాము, పెనుమజ్జి అప్పలనాయుడు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి పాలనపై వైస్సార్ కాంగ్రెస్ తీవ్ర ఆక్షేపాలు




**విజయనగరం టౌన్ ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** కూటమి నాయకుల పాలన తీరు, వైసిపి నాయకులపై దాడులను ఖండిస్తూ ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నివాసంలో వైస్సార్ కాంగ్రెస్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రెడ్డి బంగారు నాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం పక్కన పెట్టి మళ్లింపు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఫ్లెక్సీ వివాదాన్ని అనుబంధంగా తీసుకుని అంబటి రాంబాబు పై తెలుగుదేశం శ్రేణులు దాడి చేసి అసభ్య పదాలతో దూషించాయని, ఆ సందర్భంలోని చరవణీలను రాద్దాంతం చేస్తున్నారని విమర్శించారు. అంబటి రాంబాబు ఆస్తులను ధ్వంసం చేసి రాక్షస పాలన సాగిస్తున్నారని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ వ్యక్తిగత దాడులు చేయకూడదని హితవు ఇచ్చారు. ప్రజలను తప్పుదోవ పట్టించకుండా సూపర్ సిక్స్ పథకాలు, వితంతు పెన్షన్లు, 50 ఏళ్లు పైబడినవారికి పెన్షన్లు, ఎన్నికల హామీలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, యువజన-విద్యార్థి విభాగ ఇంచార్జ్ ఈశ్వర్ కౌశిక్, కార్పొరేటర్లు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు ఈడి క్లీన్ చిట్



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** స్కిల్ డెవలప్మెంట్ కేసులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎటువంటి సంబంధం లేదని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ క్లీన్ చిట్ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)లు అన్నారు.మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో ఆదివారం స్థానిక విలేకరులతో కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు మాట్లాడారు.ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నిష్కలంకమైన రాజకీయ ప్రస్థానానికి దక్కిన గొప్ప విజయమని ఈసంద ర్భంగా వారు పేర్కొన్నారు.సత్యం న్యాయం మీద నిలబడే నాయకుడు చంద్రబాబునాయుడు అని ఈ తీర్పుతో మరోసారి రుజువైందన్నా రు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబునాయుడుకు ఎటువంటి సంబంధం లేదని ఈడీ స్పష్టం చేయ డం టిడిపి శ్రేణులకు గర్వకారణమ న్నారు.గత వైసిపి ప్రభుత్వం ఎన్ని కక్షపూరిత కుట్రలు చేసిన చట్టానికి గౌరవం ఇచ్చి ధైర్యంగా నిలిచిన నాయకత్వం చంద్రబాబునాయుడు అని మధుసూదనరావు, అంబటి రాంబాబులు తెలిపారు.రాష్ట్ర భవి ష్యత్తు కోసం యువతకు ఉపాధి కల్పించాలని ఆయన తెచ్చిన స్కిల్ డెవలప్మెంట్ ఆలోచనను జగన్ అండ్ కో రాజకీయం చేశారన్నారు. అటు ఏపీ సిఐడి తోపాటు ఈ డి చంద్రబాబునాయుడు పాత్ర లేదని తేల్చడం సీఎం చంద్రబాబు పరిపా లన దక్షతకు నిదర్శనమన్నారు. ఎన్ని కుట్రలు చేసినా వ్యక్తిగత దూషణలకు దిగినా చివరికి గెలిచేది సత్యమే అని సీఎం చంద్రబాబు నిరూపించారని కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు)లు పేర్కొన్నారు.

# ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్యను సస్పెన్షన్ రద్దు చేయాలి

**– పార్వతీపురం జిల్లా అధ్యక్షులు ఎ.ఎస్.నాయుడు**



**పార్వతీపురం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సి. హెచ్.సుందరయ్య సస్పెన్షన్ రద్దు చేయాలనీ పార్వతీపురం జిల్లా అధ్యక్షులు ఎ.ఎస్.నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం పార్వతీపురం బెలగాం సుందరయ్య భవనం లో వివిధ సంఘ నాయకులు తో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఏలూరు డిపిటిఒ కార్యాలయంలో పనిచేసిన సిహెచ్ సుందరయ్యకు ఏలూరు ఎపిఎస్‌ఆర్‌టిసి డిపోలో జరిగిన ఆయిల్ కుంబకోణంకు ఎటువంటి సంబంధం లేదని, కుంభకోనానికి బాధ్యులు అయిన జిల్లా జోనల్ అధికారులను రక్షించుకోవడానికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు సి. హెచ్.సుందరయ్యను న్యాయ ప్రమాణలకు విరుద్ధంగా సస్పెండ్ చేయడం అన్యాయం అని పేర్కొన్నారు.

సుందరయ్యను వెంటనే విధులు లోకి తీసుకోవాలని ఆయిల్ కుంబకోణంపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించి నిజమైన దోషులను శిక్షించాలనిచాలని, సుందరయ్య కు సస్పెన్షన్ అలావెన్సను అక్రమంగా సంబంధం లేకపోయినా సస్పెండ్ చేసిన భీమవరం డిపిటిఒ జీతం నుండి ఇప్పించాలని అలా కానిచో భవిష్యత్ లో జరిగే పోరాటాలుకు, సంతకాల సేకరణకు ఫిబ్రవరి 17న ఎమ్ డి కార్యయం ముందు జరిగే మాస్ ధర్నాకు సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం డిపో అధ్యక్షులు ఎస్ ఎస్ రావు, జిల్లా కార్యదర్శి ఎఎస్‌పి బాబు, రాష్ట్ర కార్యదర్శి వి రాములు,డిపో నాయకులు యంవిఎ నాయుడు, జి.ఎస్ రావు, కె.ఎ.నాయుడు, బిఎస్ రావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. మన్మధరావు,ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి.రంజిత్ కుమార్,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌విఎస్ కుమార్,సింహాచలం, ఎస్‌ఎఫ్ఐ నాయకులు,సూరిబాబు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరండి....కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చర్యలు

**పార్వతీపురం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ అని ఆ పార్టీ లో ప్రజలు చేరాలని పార్వతీపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీల్ల గౌరీ శంకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పలువురు పార్టీ నాయకులు తో కలిసి ఆదివారం మాట్లాడుతూ పేదల ఉపాధి దెబ్బ తీసేందుకు కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం పేరు మార్చిందని, రాష్ట్రంపై ఆర్థిక భారం మోపిందని వివరించారు.కేంద్ర చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వం తలాడించడం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భారం అన్నారు.ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం దేశ వ్యాప్తంగా జరుగుతున్న పోరాటం మండలం, జిల్లా లో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలియజేశారు.పార్టీ జిల్లా నాయకులు పట్లాసింగ్ రవి కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాడీ నారాయణ రావు, పార్టీ సీనియర్ జిల్లా నాయకులు చొక్కాపు వెంకట రమణ,బొంత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# 6వ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా "డొంకాడ"ప్రమాణ స్వీకారం

**– డొంకాడ రామకృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమంకు ఏర్పాట్లు – "డొంకాడ"కు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టిన అధిష్టానం**

**– "డొంకాడ"ప్రమాణ స్వీకారంకు హాజరు కానున్న ప్రభుత్వవిప్ జగదీశ్వరి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఈనెల 6వ తేదీన డొంకాడ రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈమేరకు డొంకాడ రామకృష్ణ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయ ఆవరణలోని గురజాడ కళాక్షేత్రంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా డొంకాడ రామకృష్ణ ప్రమాణ స్వీకారము చేయ నున్నారు.గ్రంధాల సంస్థ చైర్మన్‌గా డొంకాడ రామకృష్ణ ప్రమాణ స్వీకారంను కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో చేయనున్నారు. అదే విధముగా విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జరగనున్న డొంకాడ రామకృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమ మహోత్సవంకు కురుపాం నియోజకవర్గశీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లనున్నారు.

ప్రస్తుతం అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డొంకాడ రామకృష్ణ సేవలను గుర్తించిన అధిష్టానం ఉమ్మడి విజయనగరం,పార్వతీపురం మన్యం జిల్లాల గ్రంధాలయ సంస్థ అధ్యక్షులుగా డొంకాడ రామకృష్ణను నియమించారు. కురుపాం నియోజక వర్గంతో పాటు జియ్యమ్మవలస మండలంలోతెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేశారు.ఈనేపథ్యంలోనే డొంకాడ రామకృష్ణకు ఉమ్మడి విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాల గ్రంధాల సంస్థ చైర్మన్ పదవి వరించింది.అదే విధముగా అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు డొంకాడ రామకృష్ణకు సముచిత స్థానం దక్కింది.

సుదీర్ఘ రాజకీయ అనుభవశీ కలిగిన..అదే విధంగా డొంకాడ రామకృష్ణ పార్టీకి అంది స్తున్న సేవలను గుర్తించిన తెలుగు దేశం పార్టీ అధిష్టానం జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ పదవిని కట్టబె ట్టింది.తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ జియ్యమ్మవలస మండ లంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేయడంతో పాటు పార్టీ కార్యక్రమా లను విజయవంతంగా నిర్వహించ డంలో తనదైన ప్రతిభ కనబరచడంతో డొంకాడ రామకృష్ణకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని అధిష్టానం కట్ట బెట్టడం జరిగింది.పార్టీ అమలు చేస్తున్న కార్యక్ర మాలతో పాటు పార్టీని ముందుకు నడిపించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో పార్టీ అధిష్టానం గుర్తించి అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డొంకాడ రామకృష్ణకు జిల్లా ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ పదవిని ఇవ్వాలని అధిష్టానం భావించి పదవిని కట్టబెట్టడంతో డొంకాడ రామకృష్ణపై మరింత బాధ్యత పెరిగింది.శాసనసభ ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన తోయక జగదీశ్వరి విజయంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేశారు.పార్టీకి డొంకాడ రామకృష్ణ చేస్తున్న సేవలను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఇటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకువెళ్లిన మీదట జిల్లా గ్రంథాలయ సంస్థ పదవిని కట్టబెట్టారు.

# 13 వరకు కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

**– వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్**

**– కుష్టు వ్యాధి నివారణకు ఉచితంగా మందులు.. డాక్టర్ తిరుమలప్రసాద్**

**– కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించనున్న వైద్య సిబ్బంది**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** కుష్టు వ్యాధి నిర్మూలనపై గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 13వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కుష్టు వ్యాధి నిర్మాణపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించడంతో పాటు ప్రతిజ్ఞ కార్యక్రమాలను వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో ఈనెల 13వ తేదీ వరకు అవగాహన కార్య క్రమాలను వైద్య సిబ్బంది నిర్వహించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధిని నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా మందులను అందజే యడం జరుగుతుందన్నారు. వ్యాధి గ్రస్తులను చులకనగా చూడకూడదని అదేవిధంగా వారితో ఆప్యా యంగా మాట్లాడటం వల్ల వారిలో ఆత్మస్థైర్యం కలుగు తుందన్నారు. కుష్టు రహిత సమాజ మే ప్రభుత్వ ధ్యేయమని వైద్యాధి కారి డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపారు.కార్యక్ర మమును విజయవంతం చేసేందుకు ఇప్పటికే గ్రామస్థాయి వైద్య సిబ్బంది కి తగు సూచనలు సలహాలను అందజేయడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించారు.

# గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**– 5వ తరగతి,ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి**

**– డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి వెల్లడి**

**– ఈనెల 19వ తేదీలోగా ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి**





గరుగుబిల్లి, ఫిబ్రవరి1, మేజర్ న్యూస్:మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠ శాల మరియు కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదవతరగతి మరియు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు గురుకుల పాఠ శాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి తెలిపారు. మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ఆదివారం స్థానిక విలేకరులతో ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి మాట్లాడారు.5 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ప్రవేశాల కోసం ఈనెల 19వ తేదీలోగా హెచ్‌టిటిపిఎస్://ఏపీబిఆర్ఏజిసిఇటి.ఏపిసిఎఫ్ఎస్ ఎస్ ఇన్ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని ప్రిన్సిపాల్ అరసాడ రజనీ కుమారి వెల్లడించారు. ఐదవ తరగ తిలో ప్రవేశాలకు మూడు మరియు నాలుగు తరగతులు 2024-2025, 2025-2026 సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల లో చదివి ఉండాలని అదేవిధంగా వార్షిక ఆదాయము లక్ష రూపాయలు కు మించి ఉండకూడదని పేర్కొన్నారు. 01-09-2013 సెప్టెంబరు ఒకటి నుండి31-08- 2017 మధ్య జన్మించి ఉండాలని పేర్కొన్నారు.అదేవిధంగా బి సి,ఓసి, బి సి-సి కేటగిరీలకు చెందిన విద్యార్థులు 01-09-2015 నుండి31-08- 2017 మధ్య జన్మించి ఉండాలని ప్రిన్సిపాల్ రజనీకుమారి చెప్పారు.విద్యార్థుల యొక్క తల్లిదం డ్రుల వార్షిక ఆదాయం లక్షరూపా యలు మించకూడదని తెలిపారు. ఐదవ తరగతికి సంబంధించి ఎస్ సి లకు 70 సీట్ లు, ఎస్ టి లకు 5, బీసి 4, ఓసి 1,అదే విధంగా ఇంటర్మీ డియట్‌లో ఎస్‌సిలకు 70, ఎస్‌టిలకు 5, బీసీలకు నాలుగు, ఓసీలకు1 సీటును కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగులు సీట్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈఅవకాశమును విద్యార్థులు వినియోగించు కోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి కోరారు.

# ప్రపంచంలో భారత్ అగ్రస్థానం లో నిలబెట్టే బడ్జెట్

**- బడుగు బలహీన వర్గాల ను భాగస్వామ్యం చేసిన బడ్జెట్**

**- మాఘ పౌర్ణమి రోజు న ప్రవేశపెట్టడం దేశానికి శుభ పరిణామం**



**కొత్తూరు, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ లో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్, 2047 నాటికి ప్రపంచం లో భారత్ అగ్రస్థానం లో నిలబెట్టే విధంగా ఉందని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన " సూర్య" తో మాట్లాడుతూ పార్లమెంట్ లో తొమ్మిదవ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దక్కిందని ఆయన అన్నారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధి ని ఆకాంక్షించే బడ్జెట్ అని అన్నారు. సముద్ర పరివాహక ప్రాంతం అభివృద్ధికి చెందేందుకు తూర్పు తీర ప్రాంత రాష్ట్రాలు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలను కలుపుతూ కోస్టల్ కారిడార్ ఏర్పాటు కు బడ్జెట్ లో నిధులు కేటాయించడం సిరిపురం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కారిడార్ ఏర్పాటు వలన రాష్ట్రం తో పాటు ముఖ్యం గా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందుతుందని సిరిపురం అన్నారు. జీడిమామిడి, కొబ్బరి తదితర వాణిజ్య పంటలు ఎగుమతులు చేసేందుకు వీలు కలుగుతుందని అన్నారు. సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమ లతో దేశం అభివృద్ధి చెందుతుందన్న ఆలోచన తో బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించడం హర్షించ దగ్గ విషయ మన్నారు. మహిళల కు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ దేశంలో ప్రతి జిల్లా కేంద్రంలో మహిళా హాస్టల్ ఏర్పాటు చేసేందుకు బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ ఆ రంగాలకు రాయితీలు కల్పించిందని అన్నారు. బడ్జెట్ లో వేతన దారులకు ఊరట కల్పించిందని, ఆదాయ పన్నులు స్లాబులో ఊరట కల్పించడం జరిగిందన్నారు.ఆంధ్రప్రదేశ్ లో రేర్ ఎర్త్ మినరల్ కారిడార్ ఏర్పాటు కు బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మాఘ పౌర్ణమి రోజు న పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెట్టడం ఎంతో శుభపరిణామమని అన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మండలం వంజంగి, కొత్తవలస, కంచరపువానిపేట గ్రామాలకు చెందిన పలువురుకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును శనివారం పంపిణీ చేశారు. వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి అందించాలని పలువురు ఎమ్మెల్యే రవికుమార్ కు విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించారు. ఈ దరఖాస్తులు పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం సహాయనిధి మంజూరు చేశారు. కొత్తవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి అన్నపూర్ణ 1,36,596 రూపాయలు, కొమరగిరి మనోజ్ కు 52800 రూపాయలు, కలివరం పంచాయతీ కంచరపువానిపేట గ్రామానికి చెందిన దావల కృష్ణకు 68, 280 రూపాయలు, వంజంగి గ్రామానికి చెందిన మెండ రమణారావుకు 88516 రూపాయలు, పైడి భవాని కి 47700 రూపాయల విలువ చేసే సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ప్రాజెక్టు చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గురుగుబెల్లి అప్పలనాయుడు, మాజీ సర్పంచులు గురుగుబెల్లి మోహనరావు, ఎండ అప్పలనాయుడు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది

**- వైసీపీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్ ను ఖండిస్తున్నాం - పిన్నింటి సాయికుమార్**



**రణస్థలం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు అంబటి రాంబాబు ఇంటి పై టీడీపీ రౌడీ మూకలు దాడి చేయడమే కాకుండా అక్రమంగా అంబటి రాంబాబు ను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ ఎచ్చెర్ల నియోజకవర్గ వైసీపీ నాయకులు పిన్నింటి సాయికుమార్ రణస్థలం మండల కేంద్రం లో మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ అంబటి రాంబాబు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ నాయకులుగా ప్రజావాణి వినిపిస్తున్నారని ఓర్వలేని ఈ కూటమి ప్రభుత్వం అంబటి పై కక్ష సాధింపు చేస్తుందని అన్నారు. రాష్ట్రం లో జంగిల్ రాజ్యం నడుస్తుంది అని అధికారం శాశ్వతం కాదని వైసీపీ అధికారం లోకి వచ్చాక బాధ్యులు భారీ మూల్యం చెల్లించుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి రెడ్ బుక్ పట్టుకొని వైసీపీ నాయకులను టార్గెట్ చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ టోంపల సీతారాం, జేసీస్ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి, మాజీ వైసీపీ అధ్యక్షులు మహంతి పెద రామునాయుడు,ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు మహంతి చిన రామునాయుడు,మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మము నాయుడు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌తో దేశ అభివృద్ధి



**ఆమదాలవలస, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ సూరపునాయుడు ఆదివారం తెలియజేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారాం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో దేశ ఆర్థికాభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. రైతు సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పథంలో దేశాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే బడ్జెట్‌గా ఉంటుందన్నారు. దేశ ప్రజల ఆరోగ్యం విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుని వైద్య, ఆరోగ్య, రవాణా రంగాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. వ్యవసాయ రంగానికి మోడీ ప్రభుత్వం ఎనలేని సేవలు అందజేస్తూ, వైద్య కళాశాలతో పాటు ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో రాష్ట్రం, జిల్లాకు అభివృద్ధి బాటలు వేశారన్నారు. పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి జనరంజిక బడ్జెట్‌ను అమలు చేసిందన్నారు.

## షిర్డీ సాయి మందిరంలో అర్ధ ఏకాహం



**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** స్థానిక కలివరంపేట షిర్డీ సాయిమందిరంలో భజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అర్ధ ఏకాహం జరిగింది. మాఘ పౌర్ణమి సందర్బంగా ఈ ఏకాహం ఏర్పాటు చేయగా సిస్టకరణం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సదాశివుని క్రిష్ణ పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పెద్దలు పొట్నూరు నీలం గొండు స్వామీ బాబు, కె. శంకరరావు అంపలాం వసంత కుమార్, వి. నాగేంద్ర పాపరావు, వి. రమణ, తదితరులు పాల్గొన్నారు.. ఏకాహంలో నరసన్నపేట పెదపేట, సత్యవరం, జి. సిగడం, తదితర గ్రామాలభజన బృందాలు 12 గంటలు నిరవధికంగా భజన చేసి ఏకాహం నిర్వహించారు. మందిరం అర్చకులు, చెల్లూరు విశ్వనాదరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 4వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఏపీ జేఏసీ అమరావతి 4వ రాష్ట్ర మహాసభ ఫిబ్రవరి 5వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుచున్నందున సదరు సభకు శ్రీకాకుళం జిల్లా నుండి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక , విశ్రాంత, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరు అయ్యి ఈ మహాసభను జయప్రదం చేయాలని స్థానిక రెవెన్యూ గెస్టు హౌస్ నందు ఆదివారం ఉదయం 10.00 గంటలకు ఏర్పాటు చేసిన సమ్మేళనం ద్వారా పిలుపునివ్వడం జరిగింది. ఈ మహాసభ ముఖ్యంగా ఉద్యోగులకు రావల్సిన బకాయిలు, 12వ పీఆర్సీ, మధ్యంతర భృతి తదితర ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యల పరిష్కారాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరతామని, కావున అన్ని శాఖల ఉద్యోగులు సంఘటితంగా మన ఉనికిని, ఐక్యతను చాటేలా పెద్ద ఎత్తున హాజరు కావాలని తద్వారా ఈ మహా సభను విజయవంతం చేయాలని ఏపీ జేఏసీ అమరావతి, శ్రీకాకుళం జిల్లా శాఖ చైర్మన్ కె.శ్రీరాములు కోరియున్నారు. ఈ సమావేశంలో శ్రీమతి కె. ప్రవల్లిక ప్రియ, చైర్ పర్సన్ ఌ జి.అరుణ కుమారి, జనరల్ సెక్రటరీ, ఏపీజేఏసి అమరావతి మహిళా విభాగం, శ్రీకాకుళం జిల్లా శాఖ వారు, బి.వి.వి.యెన్.రాజు సెక్రటరీ, ఌాాాాా, పి.శ్రీనివాసరావు, స్టేట్ సెక్రటరీ, బి. అప్పలస్వామి అధ్యక్షులు పలాస, బి.హేమసుందర్ అధ్యక్షులు టెక్కలి, ఎస్. గోవింద్ రాష్ట్ర కార్యదర్శి, గ్రామవార్డు సచివాలయం, రఘు నాద్, అధ్యక్షులు, డి. రాజేష్ జిల్లా అధ్యక్షులు ఏపీ వీఆర్వోల సంఘం, బి.రాంజీ కార్యదర్శి, జి.అప్పారావు, ఏపీ విఆర్ఏ జిల్లా అధ్యక్షులు, కలెక్టరేట్ కార్యదర్శి శ్రీమతి బి.పద్మావతి, శ్రీమతి డి.అనురాధ, డి. ప్రకాష్ మరియు ఆర్ట్స్ ఌ క్రాఫ్ట్స్ సంఘం, ఔట్ సోర్సింగ్ సంఘం, కోపరేటీవ్ సంఘం, క్లాస్ 4 ఎంప్లాయిస్ సంఘం, భాషోపాధ్యాల సంఘం నుండి ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరు అయినారు.

## పాము కాటు కు పాడి గేద మృతి



**రావికమతం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలో చిన పాచిల గ్రామంలో ఆదివారం పాముకాటుకు గురై పాడి గేదె మరణించింది. గ్రామానికి చెందిన కొమర రాము తన పాడి గేదె ను మేతకు పచ్చిక బయల్లు కు తీసుకెళ్లారు. తను చూస్తుండగానే గేదె కుప్పకూలింది. హుటాహుటిన పశువైద్యంపై అనుభవం ఉన్న వారిని పిలిపించారు. సంఘటన స్థలం చేరుకున్న వీరు గేదెను పరిశీలించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. రాముకు జీవనాధారం అయిన గేద మృతి చెందడంతో కళ్ళ నీళ్ల పర్యంతం అయ్యారు.

## చిక్కాల యూత్ ఆధ్వర్యంలో సుమారు ఆరు వేల మందికి మజ్జిగ పంపిణీ




**పాయకరావుపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మాఘా పౌర్ణమి సందర్భంగా పాయకరావుపేట మండలం పెంటకోట బీచ్ దగ్గర సముద్రం స్నానం ఆచరించే భక్తులుకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఆదేశాల మేరకు చిక్కాల యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఆరు వేల మందికి మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ, బోలిశెట్టి శ్రీను మరియు చిక్కాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం మండల వైయస్సార్ పార్టీ సెక్రెటరీగా : గంగిరెడ్డి రోహిత్



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం వైఎస్ఆర్ పార్టీ సెక్రెటరీగా గంగిరెడ్డి రోహిత్ నియమకం అతి చిన్న వయసులోనే నాకు ఈ బాధ్యతను అప్పగించిన అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ యలమంచిలి మాజీ ఎమ్మెల్యే యూవీ రమణ మూర్తి రాజు (కన్నబాబు రాజు) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అచ్యుతాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు జెడ్పీటీసీ లాలం రాంబాబు కో జెడ్పీటీసీ నర్మల కుమార్ ఎంపీపీ కోన సంధ్య బుజ్జి యర్రవరం గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మీ రాము అచ్యుతాపురం మండల యూత్ అధ్యక్షులు గంగూలీ శ్రీను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ ఘన విజయం సాధించేలా అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. పార్టీని మరింత బలోపేతం చేస్తూ, యువత రాజకీయాల్లోకి చురుకుగా రావాలన్న వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను.

## బిసివై పాయకరావుపేట యూత్ కన్వీనర్‌గా కోర్ని నాగేంద్ర




**పాయకరావుపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) అనకాపల్లి జిల్లా,పాయకరావుపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా శ్రీ కోర్ని నాగేంద్రను నియమించారు.పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించి అధినేత శ్రీ బోడె రామచంద్ర యాదవ్ ఈ పదవిని కేటాయించారు.ఈ నియామకం పట్ల నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో పార్టీని యువతకు చేరువ చేసి,వారి సమస్యల పై పోరాడతానని ఆయన తెలిపారు.

## భక్త జనంతో.. పూడిమడక సముద్రం పోటెత్తిన మాఘ పౌర్ణమి భక్తులు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** పూడిమడక, నదీ స్నానం ఆచరిస్తే కోటి జన్మల ఫలం దక్కుతుందని పెద్దలంటారు. అందులోనూ మాఘ పౌర్ణమి స్నానాలు కార్తీక పౌర్ణమి కంటే పది రెట్ల పుణ్యఫల మంటారు. ఆదివారం మాఘ పౌర్ణమి కావడంతో పూడిమడక తీరానికి భక్తజనం పోటెత్తారు. శనివారం రాత్రి ప్రారంభమైన జాతర ఆదివారం సాయంత్రం వరకు వైభవంగా కొనసాగింది. దీంతో తీర ప్రాంతాల్లో పండగ కళ కనిపించింది. తీసుకొచ్చింది. పూడిమడకతో పాటు తంతడి, రాంబిల్లి మండలం వాడనరసాపురం, కొత్తపట్నం తీర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో తీరం ఆధ్యాత్మిక సందడితో మార్మోగింది. సంప్రదాయబద్ధంగా సముద్ర స్నానాలు ఆచరించిన భక్తులు, సూర్య నమస్కారాలు ఆచరించి మాఘ పౌర్ణమి పుణ్యఫలాల్ని పొందారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ఈ పవిత్ర దినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. సాయంత్రం వరకు సాగిన పుణ్యపర్వంలో లక్షమందికి పైగా భక్తులు హాజరైనట్టు నిర్వాహకులు వెల్లడించారు. పుణ్య స్నానాల అనం తరం భక్తులంతా సమీపంలోని శ్రీ జగన్నాథస్వామి ఆలయానికి భారీగా తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కోరికలు నెరవేరాలని, కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరి యాలని దేవుణ్ణి భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మ రణలు, హరినామ సంకీర్తనలతో ప్రతిధ్వనించింది.

## మా నాయకుడి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అంబటి

**– రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ. ప్రజాస్వామ్య విలువలకు, సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటం వైసీపీ నాయకుల దురహంకారాన్ని మరోసారి బయటపెట్టిందన్నారు. మాజీ మంత్రి స్థాయిలో ఉండి దిగజారిన భాషను ఉపయోగించడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్ మీకు నేర్పిన సంస్కారం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు వైసీపీ నాయకుల రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను దుర్వినియోగం చేసిన వైసీపీ నేతలు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక నోరు అదుపులో లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒకసారి చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకుంటే, ఇలాంటి బూతులు మాట్లాడే నేతలందరికీ బుద్ధి వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు, సామాజిక సమతుల్యత కాపాడాలంటే ఇలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన లడ్డు కల్తీ విషయంలో సిబిఐ సిట్ విచారం చేసి కల్తీ జరిగిందని నిరూపించగా, వైసీపీ నేతలు మాత్రం సిట్ క్లీన్ చిట్ ఇచ్చిందని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు వాస్తవ విషయాలు అన్ని తెలుసన్నారు లడ్డు కల్తీ విషయంలో రసాయనాలు ఉపయోగించి లడ్డూలను తయారు చేశారని సిట్ సుప్రీంకోర్టుకు నివేదించిందని, ఈ కనీస పరిజ్ఞానం కూడా లేకుండా వైసీపీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, వైసీపీ అధినేత మరియు కార్యకర్తలు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు ఇప్పుడు ఏమి సమాధానం చెప్తారో చెప్పాలని అన్నారు. ప్రజలు కూడా వైసీపీ నాయకుల అసలు స్వరూపాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, లాలం భరత్, పెంటకోట విజయ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివన్నారాయణ మూర్తి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,క్లస్టర్ ఇంచార్జ్ యాండ్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెకు భవన నిర్మాణ కార్మికులు పాల్గొనండి, సిఐటియు




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల సమావేశాలు హరిపాలెం, దోసూరు, అచ్చుతాపురం గ్రామాల్లో జరిగాయి. ఈనెల 12 తేదీన దేశవ్యాప్తశీ గా తలపెట్టిన సమ్మెకు భవనిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఫిబ్రవరి 12 దేశవ్యాప్త కార్మిక సమ్మె బుక్ లెట్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. రాము, అచ్యుతపురం మండల కన్వీనర్ కే సోమనాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కూటమీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని గత ప్రభుత్వం 12 14 మేమో ఇచ్చి సంక్షేమ బోర్డు పథకాలు నిలిపివేసింది కూటమి అధికారంలోకి వస్తే భవనిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల అమలు చేస్తామని ప్రమాదం జరిగితే నష్టపరిహారం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న సంక్షేమ బోర్డు పునర్ధన చేయలేదని భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో ఉన్న మూడువేల కోట్ల రూపాయలు భాను నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించకుండా ప్రభుత్వ అవసరాలు తీర్చుకుంటుందని సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం ఈ నెల 12వ తేదీన జరిగే సమ్మెలో భవనిర్మాణ కార్మికులు అందరూ పాల్గొనా లని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు కార్డులు అందరికీ ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని లేబర్ కోడ్ లు వలన కనీస వేతనాలు, పనిగంటలు ఉండవని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికై జరిగే సమ్మెలో భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పైడ్రాజు ,రాజు, చిరంజీవి, అప్పారావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు .

## మునగపాకలో పెన్షన్ల పంపిణీ



**మునగపాక, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో ఒకరోజు ముందుగా లబ్ధిదారులకు మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినది పెన్షన్ దారులు ఒకరోజు ముందుగా పెన్షన్ వచ్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు చంద్రబాబు నాయుడు గారు మళ్లీఅధికారంలోకి రావాలని కోరుకున్నారు ఈ ప్రభుత్వం ఇలాగే కొనసాగాలని మనసారా కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఎం రమేష్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాడి శివ,పెంటకోట స్వాతి, పెంటకోట శ్రీరామ్ మూర్తి బిలా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు మావోయిస్టులు అల్లూరి జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు

**– మావోయిస్టులు లొంగిపోతే అన్ని సౌకర్యాలు కల్పిస్తాం : ఎస్పీ అమిత్ బర్దార్**



**పాడేరు, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, మావోయిస్టులు సమీప పోలీస్ స్టేషన్ లేదా తమ కుటుంబ సభ్యుల ద్వారా సీనియర్ పోలీసులను సంప్రదించి లొంగిపోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఆదివారం పాడేరు పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ బస్తార్ డీకే ఎస్ జెడ్ సి, ప్రాంతానికి చెందిన నలుగురు మావోయిస్టులు మడివి కోసా, ఏరియా కమిటీ మెంబర్ (ఏసిఎం) వెల్ది నంది అలియాస్ కోసి ఏరియా కమిటీ మెంబర్ (ఏసిఎం) మీడియం అయితే, అలియాస్ సంగీత, ఏరియా కమిటీ మెంబర్ (ఏసిఎం) మీడియం లక్కు రివల్యూషనరి పీపుల్స్ కమిటీ (ఆర్ పి సి) అధ్యక్షులు, లాజిస్టిక్స్ సరఫరాదారి పోలీసుల ఎదుట లొంగిపోయారని, ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టులు కూడా స్వచ్ఛందంగా లొంగి పోవాలన్నారు. లొంగిపోయిన మావోయిస్టులను ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తుందని అలాగే పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని గౌరవప్రదమైన శాంతియుత జీవితం గడపాలని ఆయన అన్నారు. అర్హులైన వారికి అన్ని ప్రయోజనాలు వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం కావడం కొత్త పోలీస్ శిబిరాలు ఏర్పాటు అవ్వటం, మావోయిస్టులు ఆ ప్రాంతాలను తిరగలేక జనజీవన స్రవంతిలోకి కలిసిపోతున్నారన్నారు. ఆపరేషన్ కగర్ వల్ల సతీష్ ఘడ్, ఒడిశా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరసగా జరిగిన ఎదురు కాల్పుల్లో ఎంతోమంది సీనియర్ మావోయిస్ట్ నేతలు చనిపోయారన్నారు. ప్రభుత్వ పునరవాషా విధానాలు ఉపాధి అవకాశాలు అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అందిస్తున్న ఆకర్షనీయమైన లొంగుబాటు ప్రయోజనాలు ఆర్థిక సహాయం భూమి ఉద్యోగం సంక్షేమ పథకాలు గురించి అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి ప్రధాన జన స్రవంతి సమాజంలోకి తిరిగి చేరుతున్నారన్నారు. మిగిలి ఉన్న కొద్దిమంది మావోయిస్టులు కూడా లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

# అంబటి రాంబాబుపై మండిపడ్డ కూటమి నేతలు



**అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బండ బూతులతో విరుచుకుపడ్డ మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంబటి రాంబాబుపై కూటమి ప్రభుత్వ నాయకులు మండిపడ్డారు. బాధ్యతగల ముఖ్యమంత్రిపై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గిరిజనులు ఖండించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత నీచమని,సభ్య సమాజం సిగ్గుపడేలా మాట్లాడటం దారుణమని కూటమినేతలు దుయ్యబట్టారు. చంద్రబాబుపై అంబటి చేసిన ప్రజాస్వామిక వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన కూటమి ప్రభుత్వ నేతలు,కార్యకర్తలు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దాహనం చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్. దొన్ను దొర మాట్లాడుతూ సీఎం పదవిలో ఉన్న చంద్రబాబుపై అంబటి రాంబాబు అలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, ముఖ్యమంత్రి హోదాను అవమానించేలా మాట్లాడడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. నిత్యం అహంభావంతో వ్యవహరించే అంబాటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎస్. దొన్నుదొర డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అంబటి పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో వైసీపి కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదం ఉందన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు ఎలాంటి స్థానం లేదని,అంబటి రాంబాబు పిచ్చేక్కి మాట్లాడుతున్నారని, తమ అధినేత గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. గతంలో వైసిపి అభివృద్ధి సంక్షేమాన్ని మర్చిపోవడం వలనే ప్రజలు ఆ పార్టీకి 11 స్థానాలు ఇచ్చారని, భవిష్యత్తులో ఆ స్థానాలు కూడా రావని, వైసీపీ పార్టీ భవిష్యత్తులో కాలగర్భంలో కలిసిపోతుందని చైర్మన్ దొన్నుదొర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొరిబొరి లక్ష్మి,టిడిపి మండల అధ్యక్షుడు లోకోయి. మహదేవ్,మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు,పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,పార్టీ డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు ఆనంద్,టిడిపి నాయకులు వెంకట్, నాగరాజు,ఆనంద్,మోహన్ దాస్,వార్డు సభ్యులు త్రినాథ్, మహిళ నాయకులు ద్రౌపతి, నూకరత్నం,జనసేన పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి చిరంజీవి,సమర్ధి రఘునాథ్,బిజెపి ఏఎస్ఆర్ జిల్లా విజిలెన్స్ సభ్యులు వంతల దేవదాసు,రాం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ తో ఆర్థిక ప్రగతి

**– ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన సమగ్ర బడ్జెట్‌గా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. దేశాభివృద్ధికి కీలకమైన మౌళిక సదుపాయాలు, విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయం, రక్షణ రంగాలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయడం అభినందనీయమని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను నిలబెట్టే దిశగా ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర బడ్జెట్ స్పష్టమైన దృష్టిని చూపిందని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణ సౌలభ్యం, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా యువతకు భవిష్యత్ భరోసా కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో తీసుకున్న చర్యలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు రైతులకు మేలు చేస్తాయని చెప్పారు. వైద్య, ఆరోగ్య రంగాల్లో మౌలిక వసతుల విస్తరణ, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేలా బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రశంసనీయమన్నారు. హెరిటేజ్ టూరిజం విస్తరణకు బడ్జెట్‌లో ఇచ్చిన ప్రాధాన్యం దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే అవకాశంగా మారుతుందని అన్నారు. చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, వారసత్వ ప్రాంతాల అభివృద్ధి ద్వారా పర్యాటకం పెరిగి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రూ.64,362 కోట్ల నిధుల కేటాయింపు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఇది మైలురాయిగా నిలుస్తుందన్నారు. దేశం, రాష్ట్రం రెండింటి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌కు ఎమ్మెల్యే కూన రవికుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నంది పండగ

**– రెండు రోజులపాటు సాగిన పండగ ఉత్సవాలు**



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలోని పోతంగి పంచాయతీ కోసంగిలో గిరిజన ఆచార సంప్రదాయంగా జరిగే నంది పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగను ప్రతి మూడేళ్లకు ఒకసారి గా జరుగుతుంది. ఈ పండుగ సందర్భంగా స్థానిక సర్పంచ్ వి వెంకట్రావు ఆధ్వర్యంలో పాటుగా ఆ గ్రామంలో నంది దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి దింస నృత్యాలు ప్రదర్శిస్తూ సందడిగా పండగను జరుపుకున్నారు. మూడేళ్లకు ఒకసారిగా జరిగే ఈ పండగకు ఆ గ్రామంలోని కుటుంబీకులైన ఒడిస్సా ,అరకు ప్రాంతంలోని గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఘనంగా జరుపుకుంటారు. కోసంగి ముఠా ఏరియా నుంచి సుమారు 15 గ్రామాల గిరిజనులు ఈ పండగలో పాల్గొని గిరిజన సాంప్రదాయమైన దింసా నృత్యాలను ప్రదర్శిస్తూ ఆనందంగా జరుపుకున్నారు. మూడేళ్లకు ఒకసారి జరిగే ఈ పండగలు ఉత్సాహంగా ఆ ప్రాంత గిరిజన యువతి యువకులు పాల్గొంటూ దింశాలు ప్రదర్శిస్తూ సందడి చేస్తూ ఆనందంగా పండగను జరుపుకున్నారు.

# కేంద్ర బడ్జెట్ దేశాభివృద్ధికి దిశానిర్దేశం..

**– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**పోలాకి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026--27 కేంద్ర బడ్జెట్ దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తోందని నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం నాడు కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక అస్థిరతల నడుమ కూడా దేశం స్థిరమైన ఆర్థిక విధానంతో ముందుకు సాగుతుండటం హర్షణీయమని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, రైతులు, యువతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. పెట్టుబడులను భారీగా పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాలకు ఆర్థిక సహకారం పెంచడం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు తగిన ప్రాధాన్యం ఇవ్వడం ఆనందకరమని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ రంగానికి తోడ్పాటు అందించే పథకాలు రైతులకు ఉపయోగకరంగా ఉంటాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని అన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించేలా తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ కేంద్ర బడ్జెట్ దేశాన్ని వికసిత్ భారత్ లక్ష్యాల వైపు మరింత ముందుకు నడిపించేలా ఉందని బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలు గారి మాజీ ఎంపిటిసి మృతి



**రావికమతం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలో దొండపూడి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తాళ్ల సత్తిబాబు 65 ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున కాలకృత్యాలు కు వెళ్లి చెరువులో జారి పడి ఉండవచ్చునని భార్య రవణమ్మ ప్రాథమికంగా ఫిర్యాదు చేశారని కొత్తకోట ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. సాయంత్రం సమయంలో దొండపూడి చెక్ పోస్ట్ వద్ద బి ఎన్ రోడ్డు పక్కన ఉన్న చెరువులో మృతదేహం తేలి ఉందని సమాచారం అందిందని ఎస్ఐ చెప్పారు. ఈ మేరకు రావికమతం ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలం చేరుకొని మృతదేహాన్ని గట్టుకు చేర్చి పరిశీలించగా దొండపూడి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తాళ్ల సత్తిబాబు గా గుర్తించమన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు.

## దేవరాపల్లిలో రసవత్తరంగా కబడ్డీ పోటీలు



**దేవరాపల్లి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీ ఉమా మహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా ఆదివారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు రసత్తరంగా జరిగాయి. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కబాడీ జట్లు తలపడ్డాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన ఈ పోటీలు వరకు జరగనున్నాయి. సోమవారం వరకు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఆదివారం నాలుగో రోజుకి చేరుకున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రతిరోజు ప్రత్యేక అలంకరణ చేసి ఆలయ అర్చకులు జయంతి ప్రకాష్ శర్మ పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం అమ్మవారి చక్ర స్నానం వైభవంగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద, రామకోవెల వద్ద రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు రోజు సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు సైట్ (జీనబాడు వెళ్లే దారిలో) జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు భారీ నగర బహుమతులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

## భక్తితో సూర్య భగవాన్ నోములు



**మునగపాక, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలో గల గ్రామాల ప్రజలు రథసప్తమి మొదలైన మొదటి ఆదివారం, మాఘ పౌర్ణమి, నిర్వహించే సూర్యనారాయణమూర్తి నోములు భక్తులు ఘనంగా నిర్వహించారు, ప్రజలు తమ ఇంట ముంగిట ముగ్గులతో అలంకరించి, రోలు రోకల్లో, తిరగల్లు,తులసి కోటకి, పసుపు కుంకుమ పూజలతో అలంకరించి, తమ శక్తి కొలది పండ్లు, ఫలములు, చెరుకుగడలో,అరటి పండ్లు,మొదలైన పండ్లతో, తూర్పు దిశగా ఉంచి, ఉదయించే సూర్య భగవాన్ కి నమస్కరించి, పూజల నిర్వహించి, జారులు, విసురుతారు, భక్తులలో కనిపించే దైవ మార్గం, సూర్య భగవానుడు ఒక్కడేనని భక్తులలో ప్రజలలో ప్రగాఢ నమ్మకం, అనంతరం ప్రసాదం భక్తులకు పంపిణీ చేస్తారు, ఈ కార్యక్రమంలో కాండ్రేగుల పరదేశి రావు సంధ్యా దంపతులు, కాండ్రేగుల గణేష్ దంపతులు, ఆడారి జగన్నాధ రావు, తదితరులు పాల్గొన్నారు

## దేవితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ చిరంజీవి రావు



**దేవరాపల్లి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ఉమామహేశ్వరి దేవి (తీర్థ) మహోత్సవాలను పురస్కరించుకొని దేవరాపల్లిలో సందడి వాతావరణం నెలకొంది. తీర్థ మహోత్సవాలు సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, రైవాడ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ చిరంజీవిరావును కమిటీ సభ్యులు సత్కరించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన కబడ్డీ జట్టులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జోలికొస్తే సహించేది లేదు

### – అంబటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానం : కర్రి సాయికృష్ణ



**మునగపాక, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన పరుష, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ తెలిపారు. మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు విజయ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయికృష్ణ మాట్లాడుతూ, రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమైనవేనని, అయితే వ్యక్తిగత దూషణలు మరియు అసభ్య పదజాలం ఉపయోగించడం సభ్య సమాజం తలదించుకునేలా చేస్తుందని మండిపడ్డారు, ముఖ్యమంత్రి పదవిని అవమానించే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థ పైన దాడి చేసినట్టేనని పేర్కొన్నారు వైసిపి నాయకులు రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం దురదృష్టకరమైన సాయి కృష్ణ అన్నారు రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న సమయంలో ఇలాంటి అనవసర వివాదాలు సృష్టించడం ప్రజలకు నష్టం కలిగిస్తుందని అన్నారు ఈ విలేకరుల సమావేశం లో మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్రగవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరసెట్టి శ్రీనివాసరావు, దొక్కా నాగభూషణం, క్లస్టర్ ఇంచార్జులు కాండ్రేగులశంకర్, మండల తెలుగు రైతు అధ్యక్షుడుమల్ల శేషు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కంబాల శంకరరావుకు 26,100 ఆర్థిక సహాయం అందజేసిన

### – భద్రకాళీ టైల్స్,మార్బుల్ గ్రానైట్ వర్కర్స్ సంక్షేమ సంఘం



**పాయకరావుపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 5 వ వార్డు,కరణం గారి వీధికి చెందిన సంఘ సభ్యుడు కంబాల శంకర్రావుకు ఇటీవల బ్రెయిన్‌లో బ్లడ్ స్ట్రోక్ రావడంతో కాళ్ళు,చెయ్యి లాగి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న "తుని, పాయకరావుపేట శ్రీ భద్రకాళీ టైల్స్, మార్బుల్ గ్రానైట్ వర్కర్స్ సంక్షేమ సంఘం" సభ్యులు శంకరరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు.సంఘం సభ్యులు సమకూర్చిన సాయంతో శంకరరావుకు 26,100 రూపాయలు ఆర్థిక సహాయాన్ని సంఘం ప్రెసిడెంట్ వెలగా శ్రీనివాస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు దాసరి విజయ్,సెక్రటరీ వనమాల రాంబాబు,జాయింట్ సెక్రటరీ సిద్దాన సతీష్,కోశాధికారి గర్లంక శివ, సభ్యులు విశ్వనాధుల ప్రకాష్,గుర్రం బాబ్జీ, దొరబాబు, శ్రీను, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### – ప్రగడ రాజు డిమాండ్



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర సృష్టికర్త, అమరావతి రాజధాని నిర్మాత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత మరియు అవమానకర వ్యాఖ్యలను ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు తీవ్రంగా ఖండించారు.అంబటి రాంబాబు తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ప్రగడ రాజు మాట్లాడుతూ.. ఒక మాజీ మంత్రిగా, ప్రజాప్రతినిధిగా పనిచేసిన వ్యక్తి, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రిపై కనీస అవగాహన లేకుండా, బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎలమంచిలి నియోజవర్గ నాలుగో మండలాల టీడీపీ ప్రధాన డిమాండ్లు, బేషరతు క్షమాపణ, ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలి. చట్టపరమైన చర్యలు, విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్న అంబటిపై ప్రభుత్వం మరియు పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. సభ్యతతో కూడిన రాజకీయాలు, రాజకీయ విమర్శలు ఎప్పుడూ విధానపరంగా ఉండాలి తప్ప, వ్యక్తిగత దూషణలు చేయడం సంస్కారం కాదని హితవు పలికారు. నీచ సంస్కృతికి స్వస్తి పలకాలి: వ్యక్తిగత దూషణలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే వైఖరిని వైసీపీ నాయకులు వెంటనే మానుకోవాలి. "ప్రజల సమస్యలపై మాట్లాడటం చేతకాని వైసీపీ నాయకులు, కేవలం వార్తల్లో నిలవడం కోసం మా ప్రియతమ నాయకుడిని దూషించడం దురదృష్టకరం. ఇలాంటి చర్యలను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎవరూ సహించరు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం, మా నాయకుడి గౌరవం కోసం మేము శాంతియుత పోరాటం కొనసాగిస్తాం," అని యువ నాయకులు ప్రగడ రాజు హెచ్చరించారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు! సీఎం నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు చేసిన నీచమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అంబటి రాంబాబు వెంటనే క్షమాపణ చెప్పాలి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయ లబ్ధి కోసం వ్యక్తిగత దూషణలకు దిగడం వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనం.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



**మాకవరపాలెం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం మాకవరపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో 1974 నుండి 1981 వరకు పదో తరగతి చదువుకున్న 85 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం తామరం ప్రశాంతి పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. దూర ప్రాంతాలలో స్థిరపడిన వారితో పాటు స్థానికంగా ఉంటున్న విద్యార్థులు కలసికొని సందడి చేశారు. స్నేహితులంతా విడిపోయి 52 ఏళు ్ళ తరువాత కలుసుకోవడంతో ఒకసారి గా పండుగ వాతావరణం నెలకొంది. చదువుకునే రోజులలో గడిపిన మధుర క్షణాలు నెమరు వేరువేసుకున్నారు. కుటుంబ యోగక్షేమాలు తెలుసుకొని, తమకు విద్య బోధించిన గురువులను స్మరించుకున్నారు.అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# సాయి స్వర్ణ లక్కీడ్రా విజేతలకు బహుమతులు

**– నాణ్యత, నమ్మకం నానాజీ బ్రదర్స్ ప్రత్యేకత – నమ్మకంలో అమ్మ వంటి సంస్థ సాయి స్వర్ణ ప్యాలెస్**





**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సాయి స్వర్ణ ప్యాలెస్ ఆవరణలో లక్కీ డ్రా లో విజేతలుగా నిలిచిన కస్టమర్లకు బహుమతులను ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు చేతుల మీదగా సంస్థ నిర్వాహకులు నానాజీ బ్రదర్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాన్ని కాపు తెంబూరు కు చెందిన కే గంగాధర్ రావు, ద్వితీయ బహుమతి ఎయిర్ కండిషన్ ను బి. సంధ్య, తృతీయ బహుమతి ఎల్ఈడి టీవీ ని కోడూరు కు చెందిన ఎస్ రామారావు, గెలుపొందారు. డి సుమలత, కేశవరావు, తోపాటు మరో కొంతమందికి కూడా బహుమతులు అంద చేశారు. డిసెంబర్ 20 జనవరి 20 వరకు బంగారం, ఆభరణాలు కొనుగోలు చేసే వినియోగదారులకు సాయి స్వర్ణ ప్యాలెస్ ఆధ్వర్యంలో కూపన్లు అందజేశారు. వాటిలో విజేతలగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. సంస్థ నిర్వహించే నెలవారి చెల్లించే స్కీముల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ నానాజీ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాయిబాబా పెరల్స్ సాయిస్వర్ణ ప్యాలెస్ లు నాణ్యతకు నమ్మకానికి నిదర్శనంగా ముందుకు సాగుతున్నాయని, పట్టణంలోని 200 కుటుంబాలకు జీవనోపాధిని కలిగిస్తున్నాయని అన్నారు. మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు మాట్లాడుతూ వినియోగదారులకు పూర్తిస్థాయి సంతృప్తిని అందిస్తూ, కచ్చితత్వానికి మారుపేరుగా నానాజీ బ్రదర్స్ బంగారం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబానికి ఆసరా కల్పిస్తున్న నానాజీ బ్రదర్స్కు ధన్యవాదాలు తెలియజేశారు. నరసన్నపేటలో నానాజీ బ్రదర్స్ ఆధ్వర్యంలో నడిచే సాయి స్వర్ణ, సాయి బాబా పేరల్స్ లు నమ్మకానికి అమ్మ వంటవని, నాణ్యతతో కూడిన బంగారాన్ని వినియోగదారులకు అందించడంలో, వారి నమ్మకాన్ని సంపాదించడంలో నానాజీ బ్రదర్స్ వ్యక్తిత్వాన్ని పలువురు అభినందించారు. బంగారం కొనుగోలులో సామాన్య మధ్యతరగతి ప్రజలకు చేయూతని అందించేందుకు నిర్వహిస్తున్న స్కీముల ద్వారా సౌలభ్యం అందిస్తూ కొన్ని రకాల మినహాయింపులు, వినియోగదారులను ప్రోత్సహిస్తున్న సాయిబాబా, సాయి స్వర్ణ పేరల్స్ నిర్వాహకులకు కు వినియోగదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నానాజీ బ్రదర్స్, సాయి స్వర్ణ సాయిబాబా ప్యాలస్ సిబ్బంది పలువురు వినియోగదారులు పాల్గొన్నారు..

## అంబటి వ్యాఖ్యలను ఖండించిన

**– మాజీ ఎమ్మెల్యే కలమట – బూతుల సంస్కృతి వైసీపీ నుండి పుట్టినదే – చంద్రబాబు కు క్షమాపణలు చెప్పాలని కలమట డిమాండ్**



**కొత్తూరు, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తల్లి పై వైసీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలు పై ఆ పార్టీ అధినేత జగనే చర్యలు తీసుకోవాలని పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కొత్తూరు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ బయటకు మాట్లాడలేని బూతులు తిట్టడానికి జగనే కారణమని కలమట ఆరోపించారు. రాజకీయాల్లో వైసీపీ నుండి బూతుల సంస్కృతి పుట్టిందని అన్నారు. ఉమ్మడి విభజిత ఆంధ్రప్రదేశ్ కు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన సీనియర్ నాయకుడు పై అసభ్యకరంగా మాట్లాడలేని బూతుల తో తిట్టిడం పై అభ్యంతరం తెలిపారు. జగన్మోహనరెడ్డి సతీమణి పై ఒక దేశం కార్యకర్త సోషల్ మీడియా లో అసభ్యకరంగా పోస్ట్ పెడితే కేసు పెట్టి జైలుకు పంపిన ఘనత చంద్రబాబు నాయుడుదే నని అన్నారు అటువంటి నేతపై అంబటి చేసిన వ్యాఖ్యలు పై జగన్ రెడ్డి చర్యలు తీసుకోవాలని అన్నారు. అటువంటి వ్యక్తికీ జగన్ మద్దత్తు నివ్వడం శోచనీయ మన్నారు.రాజకీయాల్లో వ్యక్తి గత దూషణలు మంచిది కాదని అన్నారు. జగన్ అంబటి తో చంద్రబాబు కు బహిరంగ క్షమాపణ లు చెప్పించాలని కలమట డిమాండ్ చేశారు. అధికారం లో ఉన్న లేకున్నా అంబటికి బూతు పురాణం తప్పదా అని కలమట ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు తేలేత్తితే వైసీపీ తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## జిల్లా అభివృద్ధికి ఆశాజనకంగా కేంద్ర బడ్జెట్

**– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు**



**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ జిల్లా అభివృద్ధికి ఆశాజనకంగా ఉందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు అన్నారు. ఆదివారం మాట్లాడుతూ పార్లమెంట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనతో, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ తొమ్మిదవ సారి ప్రవేశపెట్టిన "వికసిత భారత్" బడ్జెట్ గా.. సమ్మిలిత ఆర్థిక అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించి భారతదేశంలో ఉన్నటువంటి అన్ని రంగాల మరియు వర్గాల అభ్యున్నతి కోసం "సబ్ కా సాత్ బిసబ్ కా వికాస్" లక్ష్యంతో ఆత్మనిర్బర భారత్ బి స్వయం సమృద్ధి భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే బడ్జెట్ అని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. ముఖ్యంగా ఈ బడ్జెట్ లో చిన్న సన్న కారు రైతుల కోసం, యువత కోసం, మహిళల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి...1, సముద్ర సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి పరచడం. 2, ఉద్దానం లో ఉన్న కొబ్బరి రైతు సోదరులకు. 3, జిల్లాలో జీడి మామిడి రైతు సోదరులకు మంచి ప్రోత్సాహకాలు, జాతీయస్థాయిలో గుర్తింపును ఈ బడ్జెట్ లో అవకాశం కల్పించడం జరిగిందని ఆయన అన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది

**:ఎమ్మెల్యే ఎంజీఆర్**




**మెలియాపుట్టి, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో పాతపట్నం నియోజకవర్గంలో ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 2,35 819 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం పేదవాడి ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది ఎమ్మెల్యే ఎంజిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపో ప్రారంభించిన కూటమి నేతలు



**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సత్యనారాయణ ఆలయము వద్ద డిపో నెంబర్ 237 చౌక ధరల విక్రయ కేంద్రాన్ని కూటమి నేతలు నాయకులు ఆదివారం ప్రారంభించారు. నూతనముగా రేషన్ డీలర్ గా లక్కోజి స్వప్న కు మంజూరైన రేషన్ డిపోను రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు, వార్డు సభ్యులు బోయిన సతీష్, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, పిఎసిఎస్ డైరెక్టర్ మధు, మాజీ ఎంపీటీసీ తాళ భక్తుల గోవిందరావు ఇతర కూటమి నేతలు పాల్గొన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం ఈ రేషన్ డిపో ఏర్పరిచిందని, మెరుగైన సేవలు అందించాలని, కూటమి నేతలు రేషన్ డిపో డీలర్ కు సూచించారు.

## బస్సు ప్రమాదంలో మహిళకు గాయాలు

**నందిగాం, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** మండలం పెద్దతామరాపల్లి సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు దిగుతూ పడిపోవడం తో నౌగాంకి చెందిన బార్నాన చంద్రమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చంద్రమ్మ శనివారం టెక్కలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి తిరుగు ప్రయాణంలో టెక్కలిలో ఆర్టీసీ బస్సు ఎక్కి పెద్దతామరాపల్లి వద్ద దిగుతుండగా జారిపడడంతో తలకు బలమైన గాయమయ్యింది. చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. క్షతగాతీరాలికి టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కొరకు రిమ్స్ కి తరలించారు.

## కొండపేట ఎత్తిపోతల పథకం వెంటనే మరమ్మతులు చేయాలి

**– సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు**



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** కొండపేట ఎత్తిపోతల పథకం వెంటనే మరమ్మతులు చేసి రైతాంగానికి నీరు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు డిమాండ్ చేశారు. జగన్నాథపురం యువజన సంఘం కార్యాలయంలో లిఫ్ట్ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండపేట లిఫ్టు లీకులతో గత కొంతకాలంగా పనిచేయడంతో నీరు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికలకు ముందు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు గారు మేం అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ మరమ్మత్తులు చేసి రైతాంగానికి నీరు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు కొండపేట లిఫ్ట్ పరిధిలో 22 గ్రామాలు 2500 ఎకరాలు నీరు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందని అన్నారు లిఫ్టు సాధనకై ఫిబ్రవరి 14న జగన్నాథపురం లో ఆత్మీయ సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి లిఫ్ట్ పరిధి గ్రామాలందరూ హాజరుకావాలని కోరారు ఈ సమావేశంలో కొండపేట లిఫ్ట్ సాధన కమిటీ నాయకులు గుంట అప్పన్న సనపల నారాయణరావు సింగూరు ఉమామహేశ్వరరావు సనపల లంబోధర్ సనపల కసవయ్య గుంట తులసీరావ్ గుంట లక్ష్మణరావు పూజా రామారావు తదితరులు పాల్గొన్నారు .

## నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లోఅంబటి రాంబాబుపై ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిని ఉద్దేశించి వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నర్సీపట్నం నియోజకవర్గ టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా వెళ్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఐ గఫూర్‌కు ఫిర్యాదు చేశారు. అంబటి రాంబాబుపై తక్షణమే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ.. మహిళలను గౌరవించే సంస్కృతి వైసిపికి లేదని విమర్శించారు. సాక్షాత్తు ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డే సొంత తల్లిని, చెల్లిని గౌరవించలేదని, ఇక ఆ పార్టీ నాయకులు మహిళలకు ఏం గౌరవం ఇస్తారని ప్రశ్నించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబుపై అంబటి రాంబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. రాజకీయాల్లో విమర్శలు ఉండాలి అవి ఆరోగ్యకరంగా ఉండాలని ఉన్నారు టిడిపి శ్రేణులు పోలీస్ స్టేషన్ ఆవరణలో “అంబటి రాంబాబు డౌన్ డౌన్” అంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశాయి. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ఇన్-ఛార్జు, టీడీపీ ముఖ్య నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూడిమడక సముద్రతీరమున బారులు తీరిన భక్తులు



అచ్యుతాపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్: పూడిమడక సముద్ర స్నానం ఆచరిస్తే కోటి జన్మల ఫలం దక్కుతుందని పెద్దలంటారు. అందులోనూ మాఘ పౌర్ణమి స్నానాలు కార్తీక పౌర్ణమి కంటే వరి రెట్ల పుణ్యఫలమంటారు. ఆదివారం మాఘ పౌర్ణమి కావడంతో పూడిమడక తీరానికి భక్తజనం పోటెత్తారు. శనివారం రాత్రి ప్రారంభమైన జాతర ఆదివారం సాయంత్రం వరకు వైభవంగా కొనసాగింది. దీంతో తీర ప్రాంతాల్లో పండగ కళ కనిపించింది. తీసుకొచ్చింది. పూడిమడకతో పాటు తంగడి, రాంబిల్లి మండలం వాడనరసాపురం, కొత్తపట్నం తీర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో తీరం ఆధ్యాత్మిక సందడితో మార్మోగింది. సంప్రదాయబద్ధంగా సముద్ర స్నానాలు. ఆచరించిన భక్తులు, సూర్య నమస్కారాలు ఆచరించి మాఘ పౌర్ణమి పుణ్యఫలాల్ని పొందారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ఈ పవిత్ర దినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. సాయంత్రం వరకు సాగిన పుణ్యపర్వంలో లక్షమందికి పైగా భక్తులు హాజరైనట్టు నిర్వాహకులు వెల్లడించారు. పుణ్య స్నానాల అనంతరం భక్తులంతా సమీపంలోని శ్రీ జగన్నాథస్వామి ఆలయానికి భారీగా తరలివెల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కోరికలు నెరవేరాలని, కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని దేవుణ్ణి భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలు, హరినామ సంకీర్తనలతో ప్రతిధ్వనించింది.

## చెట్టుపల్లిలో ఘనంగా శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ



**నర్సీపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ గ్రామ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర విచ్చేశారు అమ్మవారిని దర్శించుకుని గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి మోపాడ సత్యప్రసాద్ దంపతుల సౌజన్యంతో మహా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భరతనాట్యం కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమం గురించి జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు చక్రవర్తి మాట్లాడుతూ మా పూర్వీకుల కాలం నుండి పైడితల్లి అమ్మవారిని ప్రతి పనిలోనూ ముందుగా అమ్మవారి ఆశీస్సులతోనే పని ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మోపాడ సత్యప్రసాద్ దంపతులు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగ వెంకట కృష్ణారావు, జనసేన జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్ పంచాడ హరినాథ్, వైస్ ఎంపీపీ రత్నం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## మాటను నిలబెట్టుకున్న హోంమంత్రి అనిత

- అణుకు గిరిజన గ్రామానికి పీడీఎస్ సరుకులు
- హోం మంత్రి అనితకు గిరిజనుల కృతజ్ఞతలు



**నక్కపల్లి /కోటవురట్ల, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** మాట నిలబెట్టుకున్న మంత్రి అనితకు గిరి పుత్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గం, గొట్టివాడ పంచాయతీ పరిధిలోని అణుకు గిరిజన గ్రామాన్ని రాష్ట్ర హోం మంత్రి అనిత సందర్శించి గిరిజనులకు పలు హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీల్లో భాగంగా కోటవురట్ల మండలం, అణుకు గ్రామంలో ఈ రోజు రైస్ కార్డు కలిగిన లబ్ధిదారులకు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పీడీఎస్ బియ్యం మరియు చక్కెరను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అణుకు గిరిజనులు హోం మంత్రి అనిత గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మంత్రి అనితకు గిరి పుత్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని కూడా అతి తక్కువ సమయంలోనే నెరవేర్చారు. ఈ టవర్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కోటవురట్ల తహశీల్దార్ ఇప్పటికే కేటాయించగా, త్వరలోనే ఈ ప్రాంతంలో ఎయిర్‌టెల్ సెల్ టవర్ అందుబాటులోకి రానుంది. రేషన్ కార్డు లబ్ధిదారులు ఇప్పటివరకు సుమారు ఆరు కిలోమీటర్లు నడిచి రేషన్ సరుకులు మోసుకురావాల్సి వస్తోందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి అనిత దృష్టికి తీసుకురావగా, ఆమె సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిబ్రవరి 1వ తేదీన రేషన్ సరుకులు నేరుగా గ్రామానికి తీసుకురావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అందుకు అనుగుణంగా ఈ రోజు ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకే రేషన్ సరుకులు అణుకు గిరిజన గ్రామానికి చేరుకున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న గిరిజనులు ఈ ఏర్పాటుతో ఆనందం వ్యక్తం చేస్తూ, హోం మంత్రి అనిత గారికి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొయ్యూరు ఎంఈఓ జయ శివ ప్రసాద్‌కు ఘనసత్కారం



**నర్సీపట్నం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కొయ్యూరు మండలం గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలారం ప్రధానోపాధ్యాయులుగా మరియు మండల విద్యాశాఖ అధికారి- 2 గా పనిచేసిన వబ్బల రెడ్డి జయ శివప్రసాద్ గారి పదవీ విరమణ సన్మాన సభ జడ్పీహెచ్ఎస్, బాలారంలో . ఏ కిషోర్ కుమార్ అధ్యక్షతన చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా .గాదే శ్రీనివాసులు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు అతిథులుగా పాల్గొన్నారు. ఎంఈఓ శివ ప్రసాద్ సేవలను గుర్తించి హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు మండల ఉపాధ్యాయులు అత్యంత వైభవంగా, ఘనంగా సన్మాన సభను ఒక మహోత్సవంగా జరిగించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ జి శ్రీనివాస్ నాయుడు , కొయ్యూరు ఎంఈఓ 1 ఎల్. రాంబాబు, క్లస్టర్స్ ప్రధానోపాధ్యాయులు మండల పి ఆర్ టి యు నాయకులు ఏ పి టి ఎఫ్ నాయకులు , కొయ్యూరు మండల ఉపాధ్యాయులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, ఎంఈఓ శివప్రసాద్ యొక్క కుటుంబ సభ్యులు, రక్తసంబంధుకులు, బంధువులు స్నేహితులు, మరియు నర్సీపట్నం, గోలుగొండ పిఆర్టియు నాయకులు పాల్గొనడం జరిగింది.

## ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ

– మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎస్పీ శ్రీనివాస్ – బంగారు చిట్టిని అభినందించిన డీఎస్పీ శ్రీనివాస్, గ్రామస్తులు



**నక్కపల్లి /యస్, రాయవరం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** రేవుపోలవరం గ్రామంలో మాఘ పౌర్ణమి సముద్ర స్నానాల సందర్భంగా ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి సముద్ర స్నానాల సందర్భంలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోందని, ఈ ఏడాది అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు నిర్వాహకులు బంగారు చిట్టి తెలిపారు. దూర ప్రాంతాల నుంచి సముద్ర స్నానాల కోసం వచ్చే భక్తులకు ఈ మజ్జిగ పంపిణీ ఎంతగానో ఉపయోగపడుతుందని డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు చిట్టిని డీఎస్పీ శ్రీనివాస్ అభినందించారు. తల్లి పేరుతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, బంగారు చిట్టి నేటి సమాజానికి స్ఫూర్తిదాయకుడని కొనియాడారు. భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని బంగారు చిట్టి తెలిపారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బంగారు చిట్టి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేపల రాజేరావు, చోడిపల్లి ఎర్రయ్య, పుసర్ల లోవరాజు, ఎరిపల్లి ముసలి, గరికిన రమణ, గరికిన అప్పలరాజు, బాలాజీ రోహిత్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అరకు అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**● 200 ఎకరాల్లో అరకు ఆర్ట్ విలేజ్ ఏర్పాటు ● ఉత్తరాంధ్రలో డోలి రహిత గ్రామాలు ● 500 కోట్లతో గిరిజన ప్రాంతంలో రోడ్ల కనెక్టివిటీ ● మంత్రి గుమ్మడి సంధ్యారాణి**




**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతాల అభివృద్ధి పర్యటక రంగ విస్తరణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి చెప్పారు. అరకు ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం అరకు పైనరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అరకు సంస్కృతిని, కళాలను ప్రపంచవ్యాప్తం చేసేందుకు అరకు మండలం చంపి గ్రామంలో 2 ఎకరాల్లో అరకు ఆర్ట్ విలేజ్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ప్రముఖ ఆర్కిటెక్ట్లు సలహాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టును ఈ ఏడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులకు గొప్ప వేదికగా నిలుస్తుందని ఆస భావం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలోని ఏడు ఏజెన్సీ నియోజకవర్గాలలో ప్రజల రవణ ఇబ్బందులను తొలగించి డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 500 కోట్ల రూపాయలతో గ్రామాలకు రోడ్లు అనుసంధాన కార్యక్రమం చేపడుతున్నామని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అరకు కాఫీకి సాటిగా స్థానిక చిరుధాన్యాలతో తయారుచేసిన అరకు కౌన్, అరకు తాళి లను పర్యటకులకు పరిచయం చేస్తున్నమన్నారు. పర్యటక రంగం ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యారవన్ టూరిజం, ఓం స్టే టూరిజం, అడ్వెంచర్ పార్కులు రిసార్టులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట!

**: మంత్రి గుమ్మడి సంధ్యారాణి**




**అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖ్యాతిగాంచిన అంద చందాల అరకులోయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసినట్టు రాష్ట్ర స్త్రీ,శిశు,గిరిజన సంక్షేమశాఖ మంత్రి,అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంచార్జ్ గుమ్మడి.సంధ్యారాణి తెలిపారు.పర్యాటక రంగ విస్తరణతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.అరకు చలి ఉత్సవాల ముగింపులో భాగంగా మంత్రి అరకు ఫైనరీను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి గుమ్మడి.సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార,వ్యవహారాలు,ఈ ప్రాంతంలో ప్రకృతి ప్రసాదించిన అందమైన దృశ్యాలను ప్రపంచవ్యాప్తం చేసేందుకుగాను అరకులోయ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న చొంపి గ్రామంలో 200 ఎకరాల్లో 'అరకు ఆర్ట్ విలేజ్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు,ప్రముఖ ఆర్కిటెక్ట్ల సలహాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టును ఈ ఏడాది ఆగస్టు 9వ తేదీన 'ప్రపంచ ఆదివాసి దినోత్సవం' సందర్భంగా ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని ఆమె వెల్లడించారు.ఈ ఆర్ట్ విలేజ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులు,కళాకారులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలోని ఏడు ఏజెన్సీ నియోజకవర్గాల్లో ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించి డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 500 కోట్ల రూపాయలతో గ్రామాలకు రోడ్ల అనుసంధాన కార్యక్రమం చేపడుతున్నామని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కొణిదెల. పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. అరకు కాఫీకి సాటిగా స్థానిక చిరుధాన్యాలతో తయారు చేసిన 'అరకు కౌన్' (అరకు తాలి)లను పర్యాటకులకు పరిచయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆమె చెప్పారు.పర్యాటక రంగం ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యారవాన్ టూరిజం, హోమ్ స్టే టూరిజం,అడ్వెంచర్ పార్కులు రిసార్టులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ వరుసగా నాలుగు రోజుల పాటు జరిగిన అరకు చలి ఉత్సవాలు అత్యంత విజయవంతం అయ్యాయన్నారు.ఎనిమిది రాష్ట్రాల గిరిజన కళాకారుల ప్రదర్శనలు,అరకు కార్నివాల్, మ్యాజికల్ నైట్స్,హెలీ టూరిజం, గాలికొండ ట్రెక్కింగ్ తదితర వంటి కార్యక్రమాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయని ఆయన తెలిపారు.విలేకరుల సమావేశంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ,అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి దృష్టి మరల్చేందుకే అంబటి అనుచితి వ్యాఖ్యలు

**– అంబటి రాంబాబు వ్యాఖ్యలు ఖండించిన గోవిందరాజులు**



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** వైకాపా హయాంలో తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాలు తయారీకి వాడిన కల్తీ నెయ్యి వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేరి ప్రజలకు చర్చ జరుగుతున్న సమయంలో దీని నుంచి దృష్టి మరల్చేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు దిగజారుడు వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర కళింగ కోమట్ల కార్పొరేషన్ చైర్మన్ గోవిందరాజులు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ కనీస ఇంగితజ్ఞానం లేకుండా అసహ్య, అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కించపరచడమేనన్నారు. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని, జంతువుల కొవ్వు, వెజిటబుల్స్ ఆయిల్స్ కలిసాయని ఎన్ డి డి బి ల్యాబ్ 2024 జూలై 12 , 16 తేదీల్లో తిరుమల తిరుపతి దేవస్థానానికి ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొంది.అదే విషయాన్ని సిట్ అనుబంధ చార్జ్ షీట్లో ప్రస్తావించిందన్నారు. అయినా ఇవేవీ కావున్నట్లు వైసిపి నాయకులు, శ్రేణులు క్లీన్ చిట్టి ఇచ్చినట్లు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని గోవిందరాజులు మండిపడ్డారు.

# వికసిత భారత్ దిశగా కేంద్ర బడ్జెట్



**పలాస, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** వికసిత భారత్ దిశగా కేంద్ర బడ్జెట్ ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారాం ప్రవేశపెట్టిన బిల్లు ఎంతో ఆనందదాయకమని బిజెపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పాలవలస వైకుంఠ రావు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు వైశ్యరాజు మోహనరాజు సంయుక్తంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ఆర్థిక అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అనేక అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పదంలో భారతదేశాన్ని ముందుకు తీసుకు వెళ్లే బడ్జెట్ గా ఉందని ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేకంగా బజార్లు ఏర్పాటుతో కేంద్రం ఆర్థిక సహాయం చేయనుందని ఆంధ్రప్రదేశ్ కు భారీ ఊరట లభించనుందని వారు కొనియాడారు.

# ఘనంగా ముగిసిన అరకు చలి ఉత్సవాలు



**అరకులోయ, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అరకు చలి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలు, ఇక్కడి అందాల దృశ్యాలు, కళలను బాహ్య ప్రపంచానికి చాటి చెప్పి పర్యాటకులను ఆకట్టుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగు రోజులపాటు ఉత్సవాలను నిర్వహించింది. ఈనెల 29వ తేదీ గురువారం ఈఉత్సవాలను రాష్ట్ర మంత్రివర్యులు కందుల. దుర్గేష్,గుమ్మడి.సంధ్యారాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ నెల 29వ తేదీ నుంచి ఫిబ్రవరి నెల ఒకటవ తేదీ వరకు జరిగిన పలు రకాల వినోద భరితమైన కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.వివిధ సాహస క్రీడలు కూడా ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవాలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రజలే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులు,కళాకారులు, గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి ఆనందంగా గడిపారు. గత ఏడాది కంటే భిన్నంగా ఈ సంవత్సరం ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్,అల్లూరి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి తిరుమణి శ్రీ పూజలను రాష్ట్ర మంత్రులు ఉత్సవ్ వేదిక వద్ద ప్రత్యేకంగా అభినందించారు. ఊహించని దానికంటే ఎక్కువ రెట్లు జనం ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేశారు.ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంది.

# సన్యాసిశ్వర స్వామి మాల ప్రతి ఏటా ధరిస్తాం

**– కోరిన కోర్కెలు తీరుస్తారు స్వామి**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం కొత్త మోసయ్యపేట గ్రామం నుంచి వెదురువాడ గ్రామం నుంచి ఎస్ కోట పుణ్యగిరి లో వెలిసిన శ్రీ సన్యాసేశ్వర స్వామి వారి మాల వేయడం జరిగింది ప్రతి ఏటా మాగ పౌర్ణమి నాటి నుంచి శివరాత్రి నాటి వరకు దీక్ష జరపడం జరుగుతుంది. జై సన్యాశేశ్వర స్వామి నమో నమః మాలాధారణం చేసిన స్వాములు గురు స్వామి గొల్లగానీ సంజీవి స్వామి గురు స్వామి. కారుకుండి పైడిరాజు స్వామి కిల్లాడి అప్పన్న స్వామి కిల్లాడి సన్యాసిరావు స్వామి గొల్లగానీ దీక్షిత్ స్వామి ఈ మాల ధరించిన స్వామిలకు సన్యాసర స్వామి కోరికలు తీరుస్తాడని మా కోరికలు తీరుస్తున్నాడు కాబట్టే మాల ధరించి శివరాత్రి రోజు వెళ్లి మొక్కలు తీర్చుకుంటాం అంటున్న స్వామిలు

## ఫ్లవర్ షోలో తప్పిపోయిన ఇద్దరు చిన్నారులు

**- నిముషాల వ్యవధి లో ఛేదించిన పోలీసులు - సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత**





**విశాఖ క్రైం, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా సెంట్రల్ పార్కులో ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శనను వీక్షించేందుకు నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. జనసందడి ఎక్కువగా ఉండటంతో, ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రుల నుండి తప్పిపోయిన ఘటన కలకలం రేపింది. ఈ విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులను ఆశ్రయించగా, నగర పోలీసులు వెంటనే స్పందించి క్షణాల్లోనే చర్యలు చేపట్టారు. పోలీసు కమిషనర్ శంఖబత్ర బాగ్చి ఆదేశాలతో క్రైం డిసిపి లతా మాధురి నేతృత్వంలో, పుష్ప ప్రదర్శన ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు రంగంలోకి దిగారు. ప్రకటనల ద్వారా చిన్నారుల గుర్తింపు సెంట్రల్ పార్కు పరిసర ప్రాంతాల్లో పోలీసుల ప్రకటన వ్యవస్థ ద్వారా వరుసగా ప్రకటనలు చేయడంతో, తప్పిపోయిన చిన్నారుల వివరాలు ప్రజల్లోకి చేరాయి. ఈ క్రమంలో పోలీసులు ఇద్దరు చిన్నారులను గుర్తించి, వారి వివరాలను సేకరించారు. తప్పిపోయిన చిన్నారులుగా రెండు సంవత్సరాల పర్ణిక, మూడు సంవత్సరాల మోక్షిత్గా గుర్తించారు. వారి తల్లిదండ్రులను పిలిపించి, పూర్తి విచారణ అనంతరం చిన్నారులను సురక్షితంగా తల్లిదండ్రుల కు అప్పగించారు. ప్రజల మన్నన పొందిన పోలీసుల సేవ ఈ ఘటనలో నేర నియంత్రణ విధుల్లో ఉన్న క్రైమ్ విభాగపు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తత, మానవీయ దృక్పథం పట్ల అక్కడున్న ప్రజలు ప్రశంసలు కురిపించారు. పిల్లలను కళ్లముందు చూసిన తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనవుతూ, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ ఉత్సవాన్ని ప్రశాంతంగా, భద్రంగా నిర్వహించడంలో పోలీసుల సేవలు మరోసారి ప్రజల మనసులను గెలుచుకున్నాయని నగరవాసులు అభిప్రాయపడ్డారు.

## జిల్లా ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘం ఎన్నిక



**అనకాపల్లి, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** జిల్లా ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటైంది. అధ్యక్షుడుగా వరుణ్, ఉపాధ్యక్షులుగా పెదబాబు, రవితేజ, ట్రెజరీలుగా అపర్ణ, చంద్ర శేఖర్, జనరల్ సెక్రటరీ కె. సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కిషోర్, సత్యప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా బి.కిషోర్, ఎ.రమణ, క్లోమన్ సెక్రటరీలుగా శ్రీ గౌరి, స్వప్న మీడియా రిలేషన్స్ కోసం శ్రీనివాస్ లు నియమించబడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా అద్యక్షులు వరుణ్ మాట్లాడుతూ ఉద్యాన సహాయకులు పడుతున్న బాధలు, వారికి సంబంధించిన ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై ఇప్పటికే చర్చించుకున్నామని, వీటిని పై అధికారులకు తెలియజేయడం, వాటి సాధన కోసం నూతనంగా ఏర్పడిన ఈ ఉద్యాన సహాయకుల సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందని సంఘం అద్యక్షులు తెలియజేశారు. అలాగే ఈసీ సభ్యులుగా లోకేష్, సీహెచ్ కొండలరావు, జె. శ్రీను, మౌనేష్ నాగార్జున, టి.శివ, కిశోర్, ఎస్కేబీడీ వర్మ, వి.కామేష్, నాగేశ్వరరావు, ఎన్. శివ, పైడిరాజు, శిల్ప, వి.కుమార్, పి.శ్యామల, మియాదిన్ తదితరులు వ్యవహరించారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**- 11 మందికి రూ.10,63,450 విలువైన చెక్కులను అందజేసిన మంత్రి**



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 11 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 10,63,450 విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, వారి సంక్షేమం మరియు ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స అందించేందుకు అవసరమైనంత నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజల వైద్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనేక నిరుపేద కుటుంబాల్లో ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని తెలిపారు. రాష్ట్రంలో వైద్య విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కింజరాపు హరివర ప్రసాద్‌తో పాటు నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబటి వ్యాఖ్యలు హేయం

### : ఎమ్మెల్యే బగ్గు



**నరసన్నపేట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం కలిగి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన విజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు అనుచితమైన, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్యగా నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి హోదాలో ఉండి, వీధి రౌడీల తరహాలో దిగజారిన పదజాలంతో మాట్లాడటం బాధాకరమే కాకుండా సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ విమర్శలు కాదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సంస్కారహీనతకు, దిగజారుడుతనానికి ప్రత్యక్ష నిదర్శనమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు, బూతులు అసహ్యకరమని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పినా, ఆ పార్టీ నాయకుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకే వైసీపీ నేతలు ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి మరియు రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలతో పాటు ప్రజా ఆగ్రహాన్ని కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ ఘటనను పోలీసు శాఖ సుమోటోగా స్వీకరించి, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి డిమాండ్ చేశారు.

## భజన మండలకి లౌడ్ స్పీకర్ వితరణ



**రోలుగుంట, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** అనాదిగా వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తున్న భజన మండలి బృందానికి లౌడ్ స్పీకర్ ను అనిమిరెడ్డి రమణ ఆదివారం వితరణగా అందజేశారు. రోలుగుంట మండలం పడాలపాలెం పంచాయతీ లగుడు కొత్తూరు గ్రామానికి చెందిన భజన బృందం మండలికి ఇదే మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ లౌడ్ స్పీకర్ను తన సొంత నిధులతో సమకూర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సినిమాలు, బుల్లితెరల ఈ కార్యక్రమాలకు అలవాటు పడి సాంప్రదాయం మర్చి పోతున్నవారికి కోలాటం భజన పాటలు, మేలుకొలుపు కార్యక్రమాలను కొనసాగిస్తున్న లగుడు కొత్తూరు గ్రామ కళాకారులు ను అభినందిస్తున్నామన్నారు గ్రామానికి చెందిన మిత్రుడు లగుడు లావరాజు ఈ కళాకారులకు లౌడ్ స్పీకర్ ఇవ్వాలని తన దృష్టికి తెచ్చారన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు సంప్రదాయ కళలు ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.

## నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్



**విశాఖపట్నం, 01 ఫిబ్రవరి, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాల యాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చుని తెలియచేశారు.

## నోటి కేన్సర్‌పై దంత వైద్యుల అవగాహన కార్యక్రమం




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 1, మేజర్‌న్యూస్:** కేన్సర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా నోటి కేన్సర్‌పై ప్రజలలో అవగాహన కల్పించడానికి గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైద్యులు, వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎమ్.వి.పి.రైతు బజార్ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ డైరక్టర్ శోభ మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, నోటి ఆరోగ్యంతో పాటు పొగాకు, గుట్కా వంటి నిషేధిత పదార్థాలను సేవించడం వల్ల కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని దీనిపై రైతులు జాగ్రత్తతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పొగాకు మరియు పొగాకు సంబంధ ఉత్పత్తులు గుట్కా వంటివి వాడకం ద్వారా నోటి కేన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. దంత వైద్యులు బాధ్యతగా దీనిపై ప్రజలను చైతన్య పరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రాథమిక దశలో నోటి కేన్సర్‌ను గుర్తించి చికిత్స అందించడంలో మాక్సిల్లోఫేసియల్ సర్జన్స్ పాత్ర కీలకమని తెలిపారు. ఎమ్.వి.పి. కాలనీ రైతు బజార్ పరిసరాలలో గీతం దంత వైద్య విద్యార్థు అవాగాహన ర్యాలీ తో పాటు డక్టర్ మనీష్కుమార్ ఆద్వర్యంలో వీధి నాటికలను ప్రదర్శించారు. ఈ ర్యాలీలో 200 దంతవైద్య విద్యార్థులు, వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్యాన్సర్‌కు సంబంధించిన ప్రమాదకారకాలు, ఆరోగ్యపరమైన ప్రమాదాలు, హానికరమైన అలవాట్లను మానేయాల్సిన అవసరం వంటి అంశాలపై సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ముందస్తు నివారణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలను ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో వ్యక్తి మృతి



**పద్మనాభం, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పోలీస్ స్టేషన్ వారు ఇచ్చిన సమాచారం మేరకు పులప వెంకట అప్పారావు వయసు( 40 )సంవత్సరాలు ముంజేరు గ్రామం భోగాపురం మండలం అను అతను మద్ది గ్రామంలో ఇటుక బట్టీల్లో జెసిబి డ్రైవర్గా పనిచేస్తున్నట్లు ప్రతిరోజు తన ఇంటి నుంచి ఏపీ 35 ఏపీ 0399 గ్లామర్ బైక్ పై వెళ్తూ వస్తున్నట్లు, అదే విధంగా జనవరి 31వ తేదీన డ్యూటీ ముగించుకొని సాయంత్రం తన సొంత ఊరు అయినా ముంజేరు వెళ్తుండగా కురపల్లి ప్రభుత్వ కాలనీ దగ్గర్లో ఉన్న మలుపు వద్ద బండి అదుపు తప్పి పక్కన ఉన్న పొదల్లోకి వెళ్ళగా అక్కడ ఉన్న టేకు చెట్టుని బలంగా గుద్దడం వలన తల నుదుటిపై బలమైన రక్త గాయం తగిలి అక్కడికక్కడే చనిపోయినట్ల తెలియజేశారు. మృతుని భార్య పులప జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ ఐ సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# అధునాతన సాంకేతికతకు కిమ్స్ పెద్దపీట

- విజయవంతంగా అంతర్జాతీయ సదస్సు
- దేశ, విదేశాల నుండి 300పైగా హాజరు




**విశాఖపట్నం, 01 ఫిబ్రవరి, మేజర్‌న్యూస్:** కిమ్స్ హాస్పిటల్స్, సీతమ్మధారా, కిమ్స్ ఐకాన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో అడ్వాన్స్ పల్మనరీ నోడ్యూల్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన నిపుణులతో పాటు దేశవ్యాప్తంగా 300 మందికి పైగా పల్మనాలజిస్టులు, వైద్యులు, ఆంకాలజిస్టులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఊపిరితిత్తుల్లో ఏర్పడే నోడ్యూల్స్ (ఊపిరితిత్తుల్లో ఏర్పడే గడ్డలు)ను గుర్తించడం, చికిత్స చేయడంలో ఆధునిక విధానాలపై చర్చించారు. రేడియల్ ఎండోబ్రోంకియల్ అల్ట్రాసౌండ్ (జుదీఖూ), కోన్ బీమ్ కంప్యూటెడ్ టోమోగ్రఫీ (జదీజు), బాడీ విజన్ నావిగేషన్, ఆగ్మెంటెడ్ ఫ్లోరోస్కోపీ, రోబోటిక్ బ్రోంకోస్కోపీ, బ్రోంకోస్కోపిక్ ట్రాన్స్‌పారెంకైమల్ నోడ్యూల్ యాక్సెస్ (దీూచీూ), క్రయో బయాప్సీ, రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి అత్యాధునిక నిర్ధారణ, చికిత్సా పద్ధతులపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ విశాఖట్నంకు చెందిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ కన్సల్టెంట్ డా. భారత్ చుక్క, డా. కెఎస్. ఫణీంద్రలు మాట్లాడుతూ, ఊపిరితిత్తుల నోడ్యూల్స్‌ను తొలిదశలోనే ఖచ్చితంగా గుర్తించడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. వేగంగా మారుతున్న సాంకేతికతను రోజువారీ వైద్య విధానాలతో అనుసంధానం చేయడమే ఈ సదస్సు లక్ష్యమని చెప్పారు. సదస్సులో భాగంగా కిమ్స్ హాస్పిటల్స్ సీతమ్మధారలో ఊపిరితిత్తుల బయాప్సీల కోసం కోన్ బీమ్ సీటీ సదుపాయం అందుబాటులోకి వచ్చినట్లు ప్రకటించారు. ఈ సదుపాయం కలిగిన తొలి ఆస్పత్రిగా ఆంధ్రప్రదేశ్ లో కిమ్స్ హాస్పిటల్స్ నిలిచిందన్నారు. దీని ద్వారా ఊపిరితిత్తుల నోడ్యూల్స్ నిర్ధారణలో మరింత ఖచ్చితత్వం, భద్రత సాధ్యమవుతుందని వైద్యులు తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని తెలిపారు. ఈ సదస్సులో కిమ్స్ ఐకాన్ ఎండీ డా. సతీష్ కుమార్ పెతకంశెట్టి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. టి. సాయి బలరామకృష్ణ, కిమ్స్ వైజాగ్ రీజినల్ సీఈఓ డా. నాగేష్, మెడికల్ డైరెక్టర్ డా. గోపాలరాజు, డా. రవీంద్రబాబు, అంతర్జాతీయ ఫ్యాకల్టీ డాక్టర్ పిపెటియస్ క్వా (వుడ్‌ల్యాండ్స్ హెల్త్, సింగపూర్), డాక్టర్ చింగ్ – కై లిన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే తొలి 'పెయిన్ క్లినిక్' కేజీహెచ్ లో ప్రారంభం

- పూర్వ వైద్య విద్యార్థుల దాతృత్వాన్ని అభినందించిన మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్..



**విశాఖపట్నం, 01 ఫిబ్రవరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రశీలోని తొలి పెయిన్ క్లినిక్ ను విశాఖలోని కేజీహెచ్ లో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ సత్య కుమార్ మాట్లాడుతూ దీర్ఘకాలిక, క్యాన్సర్ సంబంధిత నొప్పులతో బాధపడుతున్న రోగులకు 'పెయిన్ క్లినిక్' సేవలు ఉపయోగపడతాయని తెలిపారు, ఆంధ్ర మెడికల్ కాలేజ్ – నార్త్ అమెరికా అలుమ్ని సంస్థ పెయిన్ క్లినిక్ కోసం రూ.కోటి విరాళం అందించడం అభినందనీయమని ప్రశంసించారు. ఇటీవల గుంటూరులో 600 పడకల మాతా--శిశు ఆరోగ్య కేంద్రానికి పూర్వ వైద్య విద్యార్థులు అందించిన సహకారం, అలాగే విశాఖ, కాకినాడలో పూర్వ విద్యార్థులు ప్రభుత్వ వైద్య సంస్థల అభివృద్ధికి చేస్తున్న సేవలను ఇటీవల కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ జేపీ నడ్డా దృష్టికి తీసుకెళ్లగా, ఆయన దీనిని దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచే మోడల్‌గా ప్రశంసించినట్లు మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కీమోథెరపీ, రేడియోథెరపీ, పెయిన్ మేనేజ్‌మెంట్ అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి క్యాన్సర్ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేస్తూ, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెల్లడించారు.

# గాజువాక ఉత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

- నేడు సాయంత్రం 4 గంటల నుంచే మళ్లింపులు
- కొత్త గాజువాక-బీసీ రోడ్డు పూర్తిగా మూసివేత

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

భారీ సంఖ్యలో భక్తులు, నగరవాసులు తరలివచ్చే గాజువాక ఉత్సవం శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి వారి పరసు నేపథ్యంలో గాజువాక పరిసర ప్రాంతాలు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, ఉత్సవం ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు విశాఖ ట్రాఫిక్ పోలీసులు విస్తృత స్థాయి మార్గమార్పులు, నిషేధాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ ఆంక్షలు సోమవారం సాయంత్రం 4 గంటల నుండి అమల్లోకి రానుండగా, వాహనదారులు ముందుగానే అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.గాజువాకలో జరిగే పరసు ఉత్సవానికి నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, ప్రధాన రహదారులపై రద్దీ నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.ఓల్డ్ గాజువాక వైపు వెళ్లే వాహనాలకు కట్టుదిట్టమైన మార్గమార్పులువిశాఖ సిటీ నుండి మల్కాపురం మీదుగా ఓల్డ్ గాజువాక వైపు వెళ్లే బస్సులు, కార్లు, ఇతర ఫోర్ వీలర్ వాహనాలుజింక్ గేట్ -- మింది గ్రామం -- బీహెచ్పీవీ మార్గం ద్వారా తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఉత్సవ సౌలభ్యం దృష్ట్యా టూ వీలర్లు, ఆటోలు మాత్రం ఓల్డ్ గాజువాక వైపు వెళ్లేందుకు అనుమతి ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పెద్ద గంట్యాడ వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ దారులువిశాఖ సిటీ నుండి పెద్ద గంట్యాడ వైపు వెళ్లే బస్సులు, కార్లు మరియు ఇతర వాహనాలు ఓల్డ్ గాజువాక వద్ద ఆల్ఫా హోటల్ సమీపంలో మలుపు తీసుకుని వంటిల్లు జంక్షన్ మీదుగా వెళ్లాలని సూచించారు. అదేవిధంగా, రద్దీని తగ్గించే ఉద్దేశంతో జగ్గు జంక్షన్ – కేకేఆర్ వాటర్ ప్లాంట్ మార్గం ద్వారా కూడా పెద్ద గంట్యాడ చేరుకోవచ్చని స్పష్టం చేశారు.కొత్త గాజువాకలో పూర్తిస్థాయి వాహన నిషేధంఉత్సవం జరుగుతున్న సమయాల్లో కొత్త గాజువాక జంక్షన్ నుండి బీసీ రోడ్డు మీదుగా నీటి ఏనుగు జంక్షన్ వరకు, కొత్త గాజువాక జంక్షన్ నుండి కణితి రోడ్డు మీదుగాఏ రకమైన వాహనాలకు కూడా అనుమతి ఉండదని ట్రాఫిక్ పోలీసులు తేల్చి చెప్పారు. ట్రాఫిక్ ఆంక్షల అమలులో మోటార్ సైకిళ్లు, ఆటోలు, కార్లు, బస్సులు, లారీలు సహా అన్ని రకాల వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. సూచించిన మార్గాలను పాటిస్తూ, అనవసరమైన రద్దీకి కారణం కాకుండా నగరవాసులు బాధ్యతగా వ్యవహరించాలని ట్రాఫిక్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# విశాఖలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్..

**● హద్దు మీరితే జైలు తప్పదు ● శాంతిభద్రతల పరిరక్షణపై నగర పోలీసుల ఉక్కుపాదం ● చట్టవిరుద్ధ చర్యలకు సున్నా సహనం ● రౌడీషీటర్లపై నిరంతర నిఘా● పీడీ యాక్ట్ అమలుకు సిద్ధం ● ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం**





**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ నగరంలో శాంతి భద్రతలను భంగం కలిగించే అంశాలపై ఎలాంటి సహనం చూపబోమని విశాఖ పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. రౌడీషీటర్ల కదలికలపై కఠిన నిఘా కొనసాగిస్తూ, ప్రజల భద్రతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు,ఆదివారం నగర పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ సందర్భంగా సంబంధిత అధికారులు రౌడీషీటర్లకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజాశాంతికి విఘాతం కలిగించే ఎటువంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనరాదని, చట్టాన్ని అతిక్రమించే చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని స్పష్టంగా తెలిపారు. సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.సత్ప్రవర్తనతో జీవిస్తూ,చట్టానికి లోబడి వ్యవహరిస్తేనే భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే మాత్రం కఠిన చర్యలు తప్పవని అధికారులు తేల్చిచెప్పారు. నగరంలో ఏ మూలనైనా శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా హద్దులు దాటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే, కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించడమే కాకుండా, అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరించారు. రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగుతుందని, వారి కదలికలన్నింటినీ పోలీస్ శాఖ పర్యవేక్షిస్తుందని తెలిపారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖ ఏమాత్రం రాజీ పడబోదని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే తమ ప్రధాన బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా రౌడీషీటర్లలో మార్పు రావాలని, సమాజానికి మేలు చేసే దిశగా వారు నడవాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని కాపాడుతూ, నగరాన్ని ప్రశాంతంగా ఉంచడమే లక్ష్యంగా పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, విశాఖను సురక్షిత నగరంగా నిలబెట్టేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ కౌన్సిలింగ్ రౌడీ షీటర్ల కు ప్రతి విషయాన్ని తెలియజేసి వార్నింగ్ ఇచ్చారు.




# బాధిత మహిళలకు సిపి భరోసా..

**● ఆమె ఆస్తి కాజేసేందుకు ప్రయత్నించిన నిందితుడు ● సీపీకి ఫిర్యాదు చేసిన మహిళ ● సిపి ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు ● నిందితుడిని బైండోవర్ చేసి కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు**



**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

ఒక మహిళను నమ్మించి, మోసం చేసి ఆమె ఆస్తి కాజేయాలని చూసిన నిందితునికి పోలీసులు చుక్కలు చూపించారు. ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా ఉన్నామంటూ భరోసా ఇచ్చారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి విశాఖ ప్రజలకు మరింత చేరువై, ప్రతి ఒక్కరి సమస్య తన సమస్యగా భావించి ప్రజలతో మమేకమవుతూ,వారి హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. సిపి ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసుల పరిష్కారం కోసం సంబంధిత ఎస్ హెచ్ ఓ లు చురుగ్గా పనిచేస్తూ కేసులను త్వరగా శోధించి ఛేదిస్తున్నారు. ఈ క్రమంలో నగరానికి చెందిన ఒక మహిళ తన భర్త అనారోగ్యంతో మంచం పట్టడం, కుమార్తె కూడా ఇబ్బందుల్లో ఉండటంతో తీవ్ర మానసిక ఆందోళనకు గురయింది. ఆమెకు ఒక విలువైన ఆస్తి ఉండటంతో, ఎవరో ఒకరు తన పరిస్థితిని ఆసరాగా చేసుకుని మోసం చేస్తారని ఆమె భయపడింది. అదే అదును చూసుకొని అజ్జాడ బాలకృష్ణ అనే వ్యక్తి తాను చాలా మంచివాడినని నమ్మబలుకుతూ ఆమె దగ్గరకు చేరాడు.తాను ఒక సెక్యూరిటీ గార్డునని చెప్పుకుంటూ, ఆమెకు సాయం చేస్తానని నమ్మించి ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. అయితే అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన మహిళ వెంటనే అప్రమత్తమై విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ ని ఫోన్ ద్వారా ఆశ్రయించింది. నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు. సీపీ ఆదేశాలతో మహారాణి పేట పోలీసులు బాలకృష్ణను బైండొవర్ చేసి , మరొమారు ఇటువంటి మోసాలకు ప్రయత్నించకుండా మందలించి తగు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

### విచారణలో వెలుగుచూసిన విస్తు పోయిన నిజాలు..

పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అజ్జాడ బాలకృష్ణ సామాన్యుడు కాదని, అతనికి నేర చరిత్ర ఉందని తేలింది. 2010లో ఇద్దరు చిన్నారులను హత్య చేసిన కేసులో ఇతను దోషిగా తేలి, పదేళ్ల జైలు శిక్ష అనుభవించినట్లు, ?జైలు నుంచి విడుదలైన తర్వాత తన చిరునామా మార్చి, ఇలాంటి నిస్సహాయులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడాలని ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దయనీయ స్థితిలో ఉన్న ఆమె కుటుంబానికి సహాయం చేస్తున్నట్లు నాటకమాడి ఆమె ఆస్తికి ఎసరు పెట్టేందుకు అతడు ప్రయత్నించాడు. ఆయన గత చరిత్ర తెలుసుకొని పోలీసులు విస్తు పోయారు. బాధిత మహిళా వెంటనే స్పందించి సిపిని ఆశ్రయించడంతో అతని బాగోతం బట్టబయలైంది.

### సీపీకి ధన్యవాదాలు తెలిపిన మహిళ..

తన ఫిర్యాదు పై సీపీ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం పట్ల బాధ్యత మహిళా సీపీకి కృతజ్ఞతలు తెలియజేసింది. అలాగే మహారాణిపేట పోలీసులకు కూడా ధన్యవాదాలు తెలియజేసింది. పోలీసులు వెంటనే స్పందించకపోతే ఆ వ్యక్తి నుంచి తమ కుటుంబానికి చాలా ఇబ్బందులు వచ్చి ఉండేవని వాపోయింది.తన కుటుంబానికి రక్షణగా నిలిచి, తమను ఆదుకున్న విశాఖ పోలీసులకు ఆమె మరోసారి కృతజ్ఞతలు తెలియజేసింది.

### అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. అపరిచితులను నమ్మే ముందు వారి వివరాలను పూర్తిగా సరిచూసుకోవాలని వెల్లడించారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మీ ఆస్తిపాస్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భముగా నగర ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియజేయాలని సిపి జరిగింది.

# శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర కరపత్రం విడుదల

**మార్చి 17 నుంచి నాలుగు రోజులపాటు వైభవంగా ఉత్సవాలు**



**భీమిలి, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతరకు సంబంధించిన కరపత్రాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సమక్షంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గంటా నూకరాజు, మారోజు సత్య ప్రసాద్ (గొల్లబాబు), శిల్లా కరుణాకర్ రెడ్డి, గాడు యశ్వంత్, ఉసిరికల బంగార్రాజు (తాతాజి), ఆలయ పూజారి చౌదరి సత్యారాజు పాల్గొన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ మార్చి 17 నుండి మార్చి 20 వరకు నాలుగు రోజులపాటు శ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మార్చి 4వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు అమ్మవారి చాటింపు మహోత్సవం జరగనున్నట్లు వెల్లడించారు.భీమిలి ఉత్సవాలు క్రమశిక్షణకు మారుపేరని, రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరవుతారని తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, భక్తుల సహకారంతో ఈసారి కూడా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు గ్రామస్థులందరూ ఆతిథ్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు వాసుపల్లి గరగయ్య, చురకల రమణ, వాసుపల్లి కొండబాబు, అల్లిపిల్లి నర్సింగరావు, కదిరి ఎల్లాజీ, ముత్యాలరావు, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, వాడమొదలు సత్యారావు, రాకోతు నర్సింగరావు, మైలపల్లి లక్ష్మణరావు, కోండ్రు రామసూరప్పడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, పాసి శ్రీను, పైడిపల్లి నర్సింగరావు, ఎచ్చెర్ల హరి, అప్పికొండ బాలకృష్ణ, పాసి మధు, వియ్యపు పోతురాజు, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, వియ్యపు నాయుడు, అల్లిపిల్లి సతీష్, అల్లిపిల్లి గురువులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిని హరితవనంగా మార్చడమే లక్ష్యం

**● డ్రోన్ ద్వారా 220 కిలోల విత్తనాల చల్లింపు**



**భీమిలి, ఫిబ్రవరి 01, మేజర్‌న్యూస్:** భీమిలిని పచ్చని అడవిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మిషన్ గ్రీన్ భీమిలి ట్రస్టు ఆధ్వర్యంలో మరో కీలక హరిత కార్యక్రమం చేపట్టారు. భీమిలి చిన్నబజార్ ఎల్లమ్మ ఆలయం ఎదురుగా ఉన్న కొండతో పాటు నరసింహస్వామి ఆలయానికి ఎడమవైపున ఉన్న కొండ ప్రాంతాల్లో డ్రోన్ సాంకేతికత సహాయంతో 220 కిలోల వివిధ రకాల విత్తనాలను చల్లారు.కుంకుడు, కానుగ, రేలా, జామ, వేప, సీతాఫలం, చింత, మోదుగ, రావి, మర్రి వంటి స్థానిక వృక్ష జాతుల విత్తనాలను ఆదివారం విజయవంతంగా చల్లినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం జనవరి నెలలో మంచు ఎక్కువగా ఉండటంతో విత్తనాలు త్వరగా మొలకెత్తే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.ఈ ప్రాంతంలో అటవీ విస్తీర్ణం పెరిగితే భూగర్భ జలాలు పెరగడమే కాకుండా జీవ వైవిధ్యం కూడా అభివృద్ధి చెందుతుందని వివరించారు. భీమిలి మరియు పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరగడం వల్ల ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడుతున్న నేపథ్యంలో ఇలాంటి హరిత కార్యక్రమాలు ఎంతో అవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. చెట్లు పెరగడం వల్ల గాలిలో ఆమ్లజని స్థాయి పెరిగి, కార్బన్ డయాక్సైడ్ తగ్గి వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. డ్రోన్ సాంకేతికతతో నేరుగా చేరలేని కొండ ప్రాంతాల్లో కూడా విత్తనాలు చల్లడం సాధ్యమవుతోందని చెప్పారు. గత సంవత్సరం కూడా ఇదే విధంగా నిర్వహించిన కార్యక్రమానికి మంచి ఫలితాలు వచ్చినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం అందించాలనే లక్ష్యంతో ట్రస్టు నిరంతరం పనిచేస్తుందని నిర్వాహకుడు డాక్టర్ ఆదిత్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గుల్లల వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.